VOICE OF TELUGU PEOPLE

FOR THE STATE # OF THE STATE # BY THE STATE

# నమస్తే ఆంధ్ర.కామ్

VOL 19 II ISSUE 10 II MAY 2026

NAMASTEANDHRA.COM




# నవ్యాంధ్రకు నవశకం

చంద్రబాబు విజన్..
లోకేశ్ చొరవ..
పవన్ సహకారం..
మోదీ అండతో..
వైజాగ్‌కు గూగుల్

14లో

## పది ఫలితాల్లో మెరిసిన సర్కారీ బడులు



6లో




8లో

## ఆంధ్రుల ఆకాంక్షలకు కొత్త రెక్కలు

## సంస్కరణల బాటలో ఉన్నత విద్య



10లో

## ఈ పశ్చాత్తాపం నిజమేనా?



18లో



ఒకరికొకరు తోడుగా, నీడగా
నిండు నూరేళ్లు కలకాలం సంతోషంగా
జీవించాలని మనసారా కోరుకుంటూ...
**కిరణ్ & పుష్ప** లకు వివాహ శుభాకాంక్షలు.

HOTEL Daspalla
Hospitality by Passion



**శరత్ బాబు జాస్తి**
మేనేజింగ్ డైరెక్టర్, దసపల్లా హోటల్,
హైదరాబాద్






# జాబ్ క్యాలెండర్

## యువగళం హామీని నిలబెట్టుకున్న ప్రజా ప్రభుత్వం

**10,060** ప్రభుత్వ ఉద్యోగాలతో జాబ్ క్యాలెండర్

| నోటిఫికేషన్ తేదీ | విభాగం | పోస్టుల సంఖ్య |
|---|---|---|
| మే 15, 2026 | ఉన్నత విద్య | 1500 |
| ఆగస్టు 15, 2026 | గ్రూప్ I | 91 |
| | హోమ్ శాఖ | 2778 |
| | ఇతర శాఖలు | 928 |
| సెప్టెంబర్ 15, 2026 | గ్రూప్ II | 750 |
| | ఇంజనీరింగ్ | 503 |
| | ఇతర శాఖలు | 506 |
| అక్టోబర్ 15, 2026 | పాఠశాల/ఇంటర్ విద్య | 3004 |
| మొత్తం ఉద్యోగాలు | | 10,060 |



జారీచేసిన వారు: సంచాలకులు, సమాచార, పౌర సంబంధాల శాఖ, ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం


ఇద్దరి హృదయాలు
ఒకే రాగంలో కలిసిన ఈ బంధం,
ఎల్లప్పుడూ సంతోషంతో నిండాలని
ఆశిస్తూ... కిరణ్ & పుష్పలకు
వివాహ శుభాకాంక్షలు
డాలర్స్ దివాకర్‌రెడ్డి, తిరుపతి అర్బన్ డెవలప్మెంట్ అథారిటీ (తూడా) చైర్మన్



సీతారాముల లాంటి ఆదర్శ దాంపత్యం
మీ సొంతం కావాలని ఆశిస్తూ...
నూతన వధూవరులు
**కిరణ్ & పుష్ప**లకు శుభాకాంక్షలు.



## శ్రీ డి.వి. రావు, శ్రీ ప్రభాకర్

గఫ్ఫార్ ఖాన్, జగన్‌మోహన్ రెడ్డి, షబ్బీర్, దాస్, వీరగంధం రామారావు (రామయ్య),
జిల్లెల ప్రవీణ్ కుమార్, దవులూరి దుర్గ ప్రసాద్, మన్నవ జాన్ తేజ, వడ్డే నరేంద్ర, పవన్, సతీష్
కంద్రిక వెంకట్, పెసల రామ్ రెడ్డి, జెర్రిపోతుల ఉమా, షైక్ ముక్తియార్, చేపర్తి మాలేశ్వరి

VOICE OF TELUGU PEOPLE
NAMASTEANDHRA.COM
FOR THE STATE # OF THE STATE # BY THE STATE
నమస్తే ఆంధ్ర.కామ్

# పది ఫలితాల్లో మెరిసిన సర్కారీ బడులు

» 595కు పైగా మార్కులు సాధించిన ప్రభుత్వ పాఠశాలల విద్యార్థులు 13 మంది

» 590కిపైగా మార్కులు సాధించినవారు ఏకంగా 200 మందికి పైగానే!

» సగర్వంగా పేపర్లలో ప్రకటనలు ఇచ్చిన రాష్ట్ర ప్రభుత్వం

పదో తరగతి ఫలితాలు వచ్చాయంటే.. మర్నాడు అన్ని పేపర్లలో ప్రైవేటు బడులు, కోచింగ్ సెంటర్ల వాణిజ్య ప్రకటనల మోతమోగిపోతుంది! కానీ.. ఫర్ ఏ చేంజ్.. ఏపీలో పది ఫలితాలు విడుదలైన మర్నాడు.. పేపర్లలో ఫస్ట్ పేజీల్లో.. పదోతరగతి పరీక్షల్లో సత్తా చాటిన ప్రభుత్వ బడుల విద్యార్థుల ఫొటోలు మెరిశాయి. మొత్తం 13 మంది గవర్నమెంట్ స్కూళ్లకు చెందిన విద్యార్థులు 600కు గాను 595కు పైగా మార్కులు సాధించగా.. 590కిపైగా మార్కులు సాధించినవారు 200 మందికిపైగా ఉండడం విశేషం. దీంతో ప్రభుత్వం సర్కారీ బడుల గొప్పదనాన్ని, విద్యపై చంద్రబాబు సర్కారు శ్రద్ధను చాటేలా పెద్ద ఎత్తున ప్రకటనలు ఇచ్చింది. మంచి మార్కులు సాధించిన విద్యార్థులకు అభినందనలు తెలుపుతూ.. ఇందుకు కారణమైన టీచర్లు, సిబ్బందికి విద్యాశాఖ ధన్యవాదాలు తెలిపింది. 'అమ్మలా శిక్షణ.. నాన్నలా రక్షణ.. స్నేహపూర్వక బోధన.. ప్రభుత్వ బడుల్లో పిల్లలను చేర్పించండి.. వారి బంగారు భవితకు బాటలు వేయండి' అని ఏపీ విద్యా శాఖ పిలుపునిచ్చింది. అనంతరం.. టీవీల్లోనూ వాణిజ్యప్రకటనలు ప్రసారం చేసింది. వాటిలో ఆయా విద్యార్థుల ఫొటోలతో పాటుగా కార్పొరేట్ యాడ్స్ ను తలదన్నే రీతిలో ప్రభుత్వ పాఠశాలల గొప్పతనాన్ని వివరించింది. అంతేకాకుండా కార్పొరేట్ పాఠశాలలకు దీటుగా సత్తా చాటుతున్న సర్కారీ బడుల్లో మీ పిల్లలను చేర్పించండి అంటూ ఏపీ ప్రజలకు విద్యా శాఖ పిలుపునిచ్చింది.

కాగా.. ఏపీలో ఈ సంవత్సరం టెన్త్ క్లాసులో 85.15 శాతం ఉత్తీర్ణత నమోదైంది. ఎప్పటిలాగే అబ్బాయిల కంటే అమ్మాయిలు ఎక్కువ శాతం పాసయ్యారు. గవర్నమెంట్ స్కూళ్లలో చదువుతున్న విద్యార్థులు సైతం కార్పొరేట్ స్కూళ్లలో చదువుతున్న



విద్యార్థులకు దీటుగా మార్కులు సాధించారు. జిల్లా వారీగా చూస్తే.. మన్యం జిల్లా 96.07% ఉత్తీర్ణతతో అగ్రస్థానంలో నిలవగా, అల్లూరి సీతారామరాజు జిల్లా 57.12%తో చివరి స్థానంలో ఉంది.

### లోకేశ్ చొరవతో..

ప్రభుత్వ పాఠశాలల్లో విద్యా ప్రమాణాలు పెంచడానికి, విద్యార్థులను మెరికల్లా తీర్చిదిద్దడానికి చంద్రబాబు సర్కారు.. మరీ ముఖ్యంగా మంత్రి లోకేశ్.. వినూత్న కార్యక్రమాలు అమలు చేస్తున్న సంగతి తెలిసిందే. లీప్ (లెర్నింగ్ ఎక్స్‌పీరియెన్స్ ఇన్ ఆంధ్రప్రదేశ్) లాంటి కొత్త ప్రాజెక్టులతో విద్యా రంగం స్వరూపాన్ని మార్చేస్తోంది. విద్యార్థుల సామర్థ్యాన్ని అంచనా వేయడానికి ఏఐ టెక్నాలజీని ఉపయోగిస్తున్నారు. ఒత్తిడికి గురి చేయకుండా.. విద్యార్థులు ఆటపాటలతో నేర్చుకునేలా విద్యాబోధన చేస్తున్నారు. ఉపాధ్యాయులు బోధన పద్ధతుల్లో వస్తున్న మార్పులను అందిపుచ్చుకునేలా చూడటం కోసం వారికి ప్రత్యేక శిక్షణ ఇస్తున్నారు. ఏఐ టెక్నాలజీ, డిజిటల్ టూల్స్ వినియోగంపై వర్క్ షాప్‌లు నిర్వహిస్తున్నారు. 2029 నాటికి విద్యారంగంలో ఏపీని అంతర్జాతీయ స్థాయికి తీసుకెళ్లాలనే లక్ష్యంతో నారా లోకేశ్ ఆధ్వర్యంలో విద్యాశాఖ అధికారులు పని చేస్తున్నారు. మరీ ముఖ్యంగా.. ఈ ఏడాది పదోతరగతి విద్యార్థుల కోసం 100 రోజుల యాక్షన్ ప్లాన్‌ను రచించి అమలు చేయడం ఇంతటి ఘనవిజయాన్ని సాధించారు. ప్రభుత్వ బడుల్లో.. గ్రామీణ ప్రాంతాల్లో చదివిన ఈ విద్యార్థులు అత్యుత్తమ ఫలితాలు సాధించడం ద్వారా.. లక్షలు ఖర్చు చేసి కార్పొరేట్ స్కూళ్లలో చదివేస్తేనే మంచి మార్కులు వస్తాయనే భ్రమలు తగ్గేలా చేశారు. డబ్బు లేకున్నా నాణ్యమైన విద్యను సర్కారు బడుల్లోనే పొందొచ్చని నిరూపించారు.

# లేట్ అయితే అవ్వనీ..




ఆర్ఆర్ఆర్ తర్వాత జూనియర్ ఎన్టీఆర్ సినిమాల్లో అత్యధిక అంచనాలున్న సినిమా.. డ్రాగన్. కేజీఎఫ్, కేజీఎఫ్ 2, సలార్ చిత్రాలతో దేశవ్యాప్తంగా మాస్ ప్రేక్షకులను ఒక ఊపు ఊపేసిన ప్రశాంత్ నీల్ ఈ చిత్రానికి దర్శకత్వం వహిస్తుండడమే అందుక్కారణం.



ఐతే సాధారణంగా ప్రశాంత్ వేగంగానే సినిమాలు తీస్తాడు కానీ డ్రాగన్ బాగా ఆలస్యం అవుతోంది. సినిమా అనౌన్స్ చేసి మూడేళ్లవుతోంది. షూట్ ఏడాది ముందే మొదలైంది. ముందు ఈ చిత్రాన్ని ఈ ఏడాది జూన్‌లో రిలీజ్ చేస్తామని ప్రకటించారు. కానీ షూట్ కొంత ఆలస్యం అవుతుండడంతో ఈ ఏడాది చివరికైనా రిలీజైతే చాలు అనుకున్నారు ఫాన్స్. కానీ డ్రాగన్ అనూహ్యంగా 2027 జూన్‌కు వాయిదా పడిపోయింది. దీంతో తారక్ ఫ్యాన్స్ తీవ్ర అసంతృప్తికి గురయ్యారు. ఈ రోజుల్లో అన్ని పెద్ద సినిమాలూ వాయిదా పడడం కామన్ అయిపోయినా మరీ ప్రశాంత్ సైతం ఇంత లేట్ చెయ్యడం ఏంటి అని వారు అసహనానికి గురవుతున్నారు.

ఐతే మధ్యలో షూటింగ్ కి బ్రేక్ ఇచ్చి కథను మార్చడమే ఈ ఆలస్యానికి కారణం అని వెల్లడైంది. ఈ విషయాన్ని 'డ్రాగన్' నిర్మాణ సంస్థ మైత్రీ మూవీ మేకర్స్‌లో భాగస్వామి అయిన చెర్రీ వెల్లడించారు. 'వార్-2' డిజాస్టర్ అయిన నేపథ్యంలో ప్రశాంత్ నీల్ కొన్ని రోజులు షూటింగ్ ఆపి కథను మార్చినట్లు ఆయన వెల్లడించాడు. ఈ మాట చెప్పాక తారక్ అభిమానులు భిన్నంగా స్పందిస్తున్నారు. ఇంతకుముందు సినిమా చాలా ఆలస్యం అవుతోందని.. రిలీజ్ డేట్ వచ్చే ఏడాదికి మార్చారని అసంతృప్తి వ్యక్తం చేసిన అభిమానులు.. ఇప్పుడు పరిస్థితిని అర్థం చేసుకుంటున్నారు. ఒక సినిమా త్వరగా రావడం కంటే.. ఎప్పుడు వచ్చినా ప్రేక్షకులను మెప్పించడం ముఖ్యం అనడంలో మరో మాట లేదు. బెటర్ ఔట్ పుట్ కోసం తీసుకుంటే తప్పేమీ లేదు. 'వార్-2' లాంటి ఫలితాన్ని ఇంకోసారి అందుకోవడానికి అభిమానులు సిద్ధం లేదు. ఐతే మరోసారి డేట్ మార్చకుండా చెప్పినట్లే వచ్చే ఏడాది జూన్ 11న సినిమాను రిలీజ్ చేసేయాలని అభిమానులు కోరుకుంటున్నారు. సినిమా ఆలస్యం అయినా సరే.. తారక్, ప్రశాంత్ కాంబినేషన్ మీద ఉన్న అంచనాలకు తగ్గట్లు.. కేజీఎఫ్, సలార్‌లను మించే సినిమా వస్తే చాలని ఫ్యాన్స్ ఆశిస్తున్నారు.

# పెద్ది పండగ చేసుకోవచ్చు

వరుసగా రెండో వేసవి సీజన్ కూడా పెద్ద చిత్రాల సందడి లేక వెలవెలబోయింది. పవన్ కళ్యాణ్ సినిమా 'ఉస్తాద్ భగత్ సింగ్' ఒక్కటే ఈ సీజన్లో రిలీజైన పెద్ద హీరో సినిమా. కానీ అది అంచనాలను అందుకోలేక బాక్సాఫీస్ దగ్గర ఫ్లాప్‌గా నిలిచింది. పెద్ది, విశ్వంభర, ది ప్యారడైజ్ లాంటి క్రేజీ మూవీస్ సమ్మర్లో వస్తాయని ఆశిస్తే.. ఒక్కొక్కటిగా రేసు నుంచి తప్పుకున్నాయి. ది ప్యారడైజ్, విశ్వంభర అసలెప్పుడు రిలీజవుతాయో కూడా తెలియని పరిస్థితి. కానీ 'పెద్ది' సినిమా మాత్రం మిడ్ సమ్మర్ డేట్‌ను మిస్ అయినప్పటికీ.. వేసవి చివర్లో ఒక క్రేజీ డేట్‌ను ఎంచుకుని విడుదలకు రెడీ అవుతోంది. 'టాక్సిక్' సినిమా జూన్ 4 నుంచి వాయిదా పడడంతో ఆ డేట్‌ను 'పెద్ది' సినిమా తీసుకుంది. జూన్ 3న, బుధవారమే ఇటు ఇండియాలో, అటు యుఎస్‌లో ప్రీమియర్స్ పడబోతున్నాయి ఈ చిత్రానికి. ఈ సినిమా ఇండియా వైడ్ బాక్సాఫీస్‌లో వసూళ్ల సునామీ సృష్టించబోతోందనడంలో ఎలాంటి సందేహం లేదు. బాక్సాఫీస్ దగ్గర ఈ చిత్రానికి అంత అనుకూల పరిస్థితులు ఉన్నాయి.

ఈ ఏడాది దురంధర్ తర్వాత పాన్ ఇండియా స్థాయిలో పెద్ద హిట్ కాగల సత్తా ఉన్న సినిమా పెద్దినే. చికిరి పాట సహా ఈ మూవీ ప్రోమోలన్నీ పాన్ ఇండియా స్థాయిలో మంచి రెస్పాన్స్ తెచ్చుకున్నాయి. రిలీజ్ టైంకి ఇండియా వైడ్ సినిమాకు మంచి బజ్ క్రియేట్ కావడం ఖాయం. సరిగ్గా ఐపీఎల్ అయిన తర్వాతి వీకెండ్లోనే ఈ సినిమా రిలీజవుతుండడంతో దేశవ్యాప్తంగా ప్రేక్షకులు ఈ సినిమా కోసం ఎగబడతారనడంలో సందేహం లేదు. పైగా ఈ చిత్రాన్ని హిందీలో జియో స్టూడియో రిలీజ్ చేస్తోంది. కాబట్టి రిలీజ్ ప్లానింగ్, ప్రమోషన్లు గట్టిగానే ఉంటాయి. కావాల్సినంత హైప్ వచ్చేస్తుంది. ఇక తెలుగులో ఎలాగూ పెద్దికి కావాల్సినంత హైప్ ఉంది. దక్షిణాదిన మిగతా భాషల్లో కూడా సినిమా మీద మంచి అంచనాలే ఉన్నాయి. రిలీజ్ టైమింగ్ ఈ సినిమాకు అత్యంత కలిసొచ్చే విషయం. పోటీయే లేకుండా రిలీజ్ కాబోతోంది. ఒక రోజు ముందే దేశవ్యాప్తంగా పెయిడ్ ప్రీమియర్స్ కూడా పడుతున్నాయి టాక్తో సంబంధం లేకుండా పాన్ ఇండియా స్థాయిలో భారీ వసూళ్లు సాధించి సోలో హీరోగా రామ్ చరణ్ కెరీర్లో బిగ్గెస్ట్ హిట్‌గా నిలవడం లాంఛనమే. టాక్ కూడా కలిసొస్తే.. ఈ చిత్రానికి బాక్సాఫీస్ దగ్గర ఆకాశమే హద్దు.







మీ ఇద్దరి ప్రయాణం ఎల్లప్పుడూ
ఆనందాల హరివిల్లుగా సాగాలి.
నూతన వధూవరులు **కిరణ్ & పుష్పలకు**
వివాహ శుభాకాంక్షలు.



**మురళి రాపర్ల**
ఎన్ఆర్ఐ పారిశ్రామికవేత్త, బొంబాయి ఆఫ్ సెట్ ప్రైవేట్ లిమిటెడ్
ఆఫ్ సెట్ ప్రింటింగ్ ప్యాకేజీ ఇండస్ట్రీ, ముంబై, ఆంధ్రప్రదేశ్,తెలంగాణ






# ఆంధ్రుల ఆకాంక్షలకు కొత్త రెక్కలు

- ఎన్నెన్నో ప్రత్యేకతల సమాహారం భోగాపురం ఎయిర్‌పోర్టు
- మన్యం హొయలు.. తీరం సోయగాలు
- తుఫాన్లను తట్టుకునేలా రూపకల్పన
- 275 కిమీ వేగంతో గాలులు వీచినా..
- కుండపోత వాన కురిసినా సేఫ్
- చుక్క నీరైనా నిలబడకుండా డ్రైనేజీ వ్యవస్థ
- రోజుకు 200 విమానాలు దిగే సామర్థ్యం
- రాత్రిళ్లు 18 విమానాలకు పార్కింగ్ వసతి
- చంద్రబాబు పట్టుదల.. జీఎంఆర్ కార్యాచరణ
- రామ్మోహన్‌నాయుడి ప్రత్యేక శ్రద్ధ
- వడివడిగా రూపుదిద్దుకుంటున్న విమానాశ్రయం
- జూన్ నెలాఖరులో ప్రారంభానికి సమాయత్తం




ఉత్తరాంధ్రకు తలమానికంగా నిలిచే భోగాపురం అంతర్జాతీయ విమానాశ్రయం సర్వాంగ సుందరంగా తయారవుతోంది. కీలక ఘట్టమైన ట్రయల్ రన్ విజయవంతంగా పూర్తయింది. గడువులోగా పూర్తిచేసి ఈ ప్రాంత రూపురేఖలు మార్చి తీరాలన్న ముఖ్యమంత్రి చంద్రబాబు పట్టుదల.. లక్ష్యాలకు అనుగుణంగా పనులు చేపడుతున్న నిర్మాణ సంస్థ జీఎంఆర్ కార్యాచరణ ప్రణాళిక.. అందివచ్చిన అవకాశాన్ని ఒడిసిపట్టుకుని విమానాశ్రయం పూర్తిచేయడంలో తన వంతు పాత్ర పోషిస్తున్న పౌరవిమానయాన మంత్రి కె.రామ్మోహన్‌నాయుడి ప్రత్యేక శ్రద్ధ.. కలగలిసి అద్భుత ఘట్టానికి తెరలేస్తోంది. పెండింగ్‌లో ఉన్న పనులను రెట్టింపు ఉత్సాహంతో జీఎంఆర్ పూర్తిచేస్తోంది. ఎట్టి పరిస్థితుల్లోనూ జూన్ నెలాఖరు(26వ తేదీ)లోగా ప్రారంభించేందుకు సర్వం సిద్ధం చేస్తోంది. జూలై నుంచి విమాన రాకపోకలు కూడా మొదలుకానున్నాయి.

### విపత్తులను ఢీకొనేలా..

భోగాపురం విమానాశ్రయానికి ఎన్నెన్నో ప్రత్యేకతలు ఉన్నాయి. సముద్ర తీర ప్రాంతానికి దగ్గర కావడంతో సహజంగానే తుఫాన్ల తాకిడి ఉంటుంది. అందుకే హుద్‌హుద్‌లాంటి తీవ్ర ప్రకృతి విపత్తును సైతం తట్టుకునేలా ఎయిర్‌పోర్టును నిర్మించారు. గంటకు 275 కిలోమీటర్ల వేగంతో పెనుగాలులు వీచినా తట్టుకునేలా ఏర్పాట్లు చేశారు. గరిష్ఠంగా 27 సెంటీమీటర్ల వర్షం కురిసినా రన్‌వే మునిగిపోదంటే.. ఎంత పక్కా ప్రణాళికతో రూపొందిస్తున్నారో అర్థం చేసుకోవచ్చు. దేశంలో అత్యంత కీలకమైన ముంబై, చెన్నై వంటి అంతర్జాతీయ విమానాశ్రయాల్లో 8 సెంటీమీటర్ల వర్షం కురిస్తే చాలు రన్‌వేలు మునిగిపోతాయి. అయితే భోగాపురం ఎయిర్‌పోర్టులో చుక్క నీరు నిల్వ ఉండకుండా పటిష్ఠ డ్రైనేజీ వ్యవస్థను నెలకొల్పారు.

రాత్రిపూట 18 విమానాలు పార్కింగ్ ఉండేలా డిజైన్ చేశారు. 14 ఇమిగ్రేషన్ కౌంటర్లు ఏర్పాటు చేస్తున్నారు. రోజుకు 200 విమానాలు రాకపోకలు సాగించేందుకు తగు సామర్థ్యం దీనికి ఉంది. సాంకేతిక భవనం విస్తీర్ణం 81 వేల చదరపు మీటర్లు. ఇక విమానాశ్రయం లోపలి భాగాలన్నీ వేటికవే ప్రత్యేకంగా ఉంటాయి. ఈ ఎయిర్‌పోర్టుకు ఎటునుంచి వెళ్లినా ఆహ్లాదకర వాతావరణమే. ఒకవైపు తీరం అందాలు.. మరోవైపు మన్యంలో చూడచక్కని ప్రదేశాలు. కళ్లకు విందే విందు. భోగాపురం అంతర్జాతీయ విమానాశ్రయానికి కూతవేటు దూరంలోనే సుదీర్ఘ సముద్రతీరం, బీచ్ ఉన్నాయి. విమానం ల్యాండయ్యే క్రమంలో తీర ప్రాంత అందాలను వీక్షించవచ్చన్నమాట. మరోవైపు ఢిల్లీతో పాటు ఉత్తరాధి రాష్ట్రాల నుంచి వచ్చే విమానాలు అరకు, ఒడిశా, చత్తీస్‌గడ్ సరిహద్దుల్లో అందమైన మన్యం ప్రాంతాలను తిలకించవచ్చు. ఢిల్లీ నుంచి భోగాపురం ఎయిర్‌పోర్టుకు 1,600 కిలోమీటర్ల దూరం ఉంది. జనవరిలో జరిగిన ట్రయల్ రన్‌లో ఢిల్లీ నుంచి ఇక్కడకు గంటన్నరలో చేరుకున్నారు. అద్భుత విమాన ప్రయాణం చేశామని.. అరకు అందాలు, తీర ప్రాంత సోయగాలు చూశామని ట్రయల్‌రన్ చేసిన విమానంలో ప్రయాణించిన పౌర విమానయాన మంత్రి రామ్మోహన్‌నాయుడు, విజయనగరం ఎంపీ కలిశెట్టి అప్పలనాయుడు చెప్పారు. ఈ అనుభూతి కోసం ప్రయాణికులు 3 నెలలుగా ఎదురుచూస్తున్నారు.



### జంట నగరాలుగా విశాఖ-విజయనగరం

భోగాపురం విమానాశ్రయ నిర్మాణంతో విశాఖపట్నం, విజయనగరం జంట నగరాలుగా అవతరించనున్నాయి. భోగాపురం రెండు నగరాలకు సమదూరంలో ఉండడంతో మరో దశాబ్ద కాలంలో కలిసిపోయినా ఆశ్చర్యం లేదు. ఇక అన్ని వైపుల నుంచీ లింకు రోడ్ల నిర్మాణానికి సీఎం చంద్రబాబు ఆదేశించారు. దీంతో ఉత్తరాంధ్రలోని ఉమ్మడి జిల్లాలను కలుపుతూ 15 రహదారులను శరవేగంగా అభివృద్ధి చేస్తున్నారు. ఉత్తరాంధ్ర, ఉభయగోదావరి, దక్షిణ ఒడిసాలోని కోరాపుట్, గంజాం, గజపతి, మల్కాన్‌గిరి, రాయగడ జిల్లాలు, ఛత్తీస్‌గడ్‌లోని జగ్‌దల్‌పూర్ జిల్లాలకు ఈ విమానాశ్రయం ద్వారా విమాన సదుపాయం అందుబాటులోకి రానుంది. ఒక్క మాటలో చెప్పాలంటే.. విశాఖ ఇప్పుడు ఆర్థిక కేంద్రంగా బలపడనుంది. కార్గో రవాణా ద్వారా ఏటా 20 వేల టన్నుల సరుకుల ఎగుమతులకు అవకాశం ఏర్పడుతోంది. విమానాశ్రయం అందుబాటులోకి వచ్చిన తొలి ఏడాదిలో 60 లక్షల మంది ప్రయాణికులు రాకపోకలు సాగిస్తారని అంచనా. ఇప్పటివరకూ ఉత్తరాంధ్ర ప్రజలు విదేశాలకు వెళ్లాలంటే హైదరాబాద్, బెంగళూరు.. లేదంటే ముంబై ఢిల్లీ వెళ్లి అక్కడి నుంచి వెళ్తున్నారు. కానీ భోగాపురం విమానాశ్రయం అందుబాటులోకి వస్తే అన్ని దేశాలకు, ప్రాంతాలకు నేరుగా విమాన సౌకర్యం అందుబాటులోకి తీసుకురావాలని రాష్ట్రప్రభుత్వం, పారిశ్రామిక సంస్థలు, ఐటీ, ఫార్మా కంపెనీలు కేంద్రానికి ఇప్పటికే అభ్యర్థనలు సమర్పించాయి. భోగాపురం–హైదరాబాద్–అమెరికా ప్రత్యేక విమాన ప్రతిపాదనలు సైతం ఉన్నాయని టెస్ట్ డ్రైవ్ సందర్భంగా మంత్రి రామ్మోహన్‌నాయుడు ప్రకటించారు. ఇన్ని ప్రత్యేకతలు కలిగి ఉన్న భోగాపురం విమానాశ్రయం అందుబాటులోకి వస్తే ఉత్తరాంధ్ర ప్రజల కలలు తీరినట్లే!

### లోహవిహంగం నుంచి అరకు అందాల వీక్షణ

ఈ విమానాశ్రయానికి వచ్చేటప్పుడు విహంగవీక్షణం ద్వారా కమనీయ దృశ్యాలు చూడొచ్చు. ఇతర ప్రాంతాల నుంచి భోగాపురం అల్లూరి సీతారామరాజు గ్రీన్ ఫీల్డ్ ఎయిర్‌పోర్టులో ల్యాండవ్వాలంటే.. అరకు మీదుగానే రావలసి ఉంటుందని చెబుతున్నారు. దీంతో అరకు వరకు వచ్చేసరికి విమానం స్పీడ్ కొంత తగ్గిస్తారు. దీంతో అరకు అందాలు గగన తలం నుంచే చూసే అవకాశం ప్రయాణికులకు ఉంటుంది. ఆంధ్రా ఊటీగా పేరుగాంచిన అరకు అందాలు ప్రయాణికులను కచ్చితంగా అబ్బురుపరుస్తాయని అధికార వర్గాలు అంటున్నాయి.

### ఉత్తరాంధ్ర సొబగులు..

ఎయిర్‌పోర్టు సముద్రం పక్కనే ఉండడంతో ఆ ప్రాంత ప్రజలు, మత్స్యకారుల మనోభావాలను గౌరవించేలా నిర్మాణం చేపట్టారు. టెర్మినల్‌ను మత్స్యాకారంలో నిర్మించారు. ఆంధ్ర ప్రజల సంస్కృతి, సంప్రదాయాల్లో ఒకటైన ముగ్గును పోలేవిధంగా టెర్మినల్ పైభాగాన్ని డిజైన్ చేశారు. జాతీయ రహదారి నుంచి విమానాశ్రయానికి చేరుకునేందుకు సుమారు మూడు కిలోమీటర్ల మేర విశాలమైన రోడ్డును నిర్మించారు. దీనికి ఇరువైపులా.. పచ్చని చెట్లు సాగతం పలికేలా ఉంటాయి. అంతేకాకుండా.. ఇరుపక్కలా కొబ్బరి తోటలు కనువిందు చేస్తాయి.



మీ ముఖాల్లో ఈ చిరునవ్వు జీవితాంతం
ఇలాగే నిలిచిపోవాలని కోరుకుంటూ...
నూతన వధూవరులు **కిరణ్ & పుష్ప**లకు
వివాహ శుభాకాంక్షలు.



**డా. నిరంజన్ మోటూరి**
Bury House Dental Practice
32 Bury Street Stowmarket, Suffolk, IP14 1HH
United Kingdom

VOICE OF TELUGU PEOPLE
NAMASTEANDHRA.COM
FOR THE STATE # OF THE STATE # BY THE STATE
నమస్తే ఆంధ్ర.కామ్

## సంస్కరణల బాటలో

# ఉన్నత విద్య



» జాతీయ లెక్కలతో పోల్చి మార్పులకు లోకేశ్ శ్రీకారం
» దేశంలో ప్రతి లక్ష మందికి 30 కాలేజీలే
» మన రాష్ట్రంలో ప్రతి లక్షమందికి 49
» ఉన్నత విద్యనభ్యసించేవారు 19.29లక్షలు
» గ్రాస్ ఎన్‌రోల్‌మెంట్ రేషియో 36.5 శాతం
» వచ్చే ఏడాది నుంచి విద్యార్థులు, ఫ్యాకల్టీకి ఎఫ్ఆర్ఎస్
» యూనివర్సిటీల ప్రక్షాళనకూ సమాయత్తం

నవ్యాంధ్రలో విద్యామంత్రి లోకేశ్ ఆధ్వర్యంలో ఉన్నత విద్యలో అనేక సంస్కరణలకు ప్రభుత్వం శ్రీకారం చుట్టింది. సమగ్ర అధ్యయనం చేస్తూ.. రాష్ట్రంలోని కాలేజీలు, విద్యార్థుల సంఖ్యను దేశవ్యాప్త పరిస్థితితో బేరీజు వేసుకుని, అవసరమైన మార్పులు తీసుకొస్తోంది. ఇందులో భాగంగా సాంకేతిక విద్యాశాఖను రద్దుచేసి, ఉన్నత విద్యలో కమిషనరేట్ ఏర్పాటు చేసింది. యూనివర్సిటీల్లో చాలాకాలంగా న్యాయ వివాదాలతో బోధనా సిబ్బంది నియామకం ఆగిపోయింది. వివాదాలను పరిష్కరించి మూడు నెలల్లో 1500 పోస్టులు భర్తీ చేయాలని ప్రభుత్వం నిర్ణయించింది. ఎన్ఐఆర్ఎఫ్ ర్యాంకులు, న్యాక్ అక్రిడిటేషన్ పెంచడం కోసం చర్యలు చేపట్టింది. మొదటిసారిగా బీటెక్‌లో క్వాంటమ్ టెక్నాలజీ కోర్సులు వచ్చాయి. కాలేజీలను పరిశ్రమలతో అనుసంధానం చేస్తున్నారు. జాతీయస్థాయితో పోల్చితే..రాష్ట్రంలో ఉన్నత విద్య కళాశాలల సంఖ్య ఎక్కువే. దేశంలో సగటున ప్రతి లక్ష జనాభాకు 30 కాలేజీలు అందుబాటులో ఉంటే.. మన రాష్ట్రంలో 49 కాలేజీలు ఉన్నాయి. రాష్ట్రంలో మొత్తం 2,655 ప్రభుత్వ, ప్రైవేటు, యూనివర్సిటీ కాలేజీలు ఉన్నాయి. వాటిలో 19.29 లక్షల మంది చదువుతున్నారు. 2025-26 విద్యా సంవత్సరంలో 6,86,434 సీట్లు అందుబాటులో ఉంటే.. 4,35,052 (63.38 శాతం) భర్తీ అయ్యాయి. గ్రాస్ ఎన్‌రోల్‌మెంట్ రేషియో దేశంలో 28.4 శాతం ఉంటే, నవ్యాంధ్రలో 36.5 శాతం ఉంది. విద్యార్థులు, ఫ్యాకల్టీ(టీచర్) నిష్పత్తిని పరిశీలిస్తే.. రాష్ట్రంలో ప్రతి 16 మంది విద్యార్థులకు ఒక టీచర్ ఉన్నారు. అదే దేశంలో 23 మంది విద్యార్థులకు ఒక టీచర్ ఉన్నారు. మొత్తం విద్యార్థుల్లో 17.27లక్షల మంది విద్యార్థులు రెగ్యులర్‌గా తరగతులకు హాజరవుతుంటే, 2.01లక్షల మంది డిస్టెన్స్ విధానంలో చదువుతున్నారు. సగటున ప్రతి కాలేజీలో 554 మంది విద్యార్థులు చేరుతున్నారు. కాగా జాతీయ సగటు 693గా ఉంది.

### హాజరు అక్రమాలకు చెక్

ప్రస్తుతం రాష్ట్రంలో ఉన్నత విద్య హాజరులో అనేక అక్రమాలు జరుగుతున్నాయి. ముఖ్యంగా బీఈడీ కోర్సులు చదివేవారిలో చాలామంది కాలేజీల ముఖం కూడా చూడట్లేదు. అనేక కాలేజీలు తరగతులు లేకుండానే కోర్సులు పూర్తిచేస్తున్నాయి. కానీ ప్రభుత్వం నుంచి ఫీజు రీయింబర్స్‌మెంట్ పథకంలో ఫీజులు పొందుతూ సొమ్ము చేసుకుంటున్నాయి. చివర్లో యూనివర్సిటీలతో కుమ్మక్కై పరీక్షలు నిర్వహించి విద్యార్థులను ఉత్తీర్ణులను చేస్తున్నాయి. ఇలాంటి అక్రమాలకు అవకాశం ఉండటంతో ఏటా ఒడిసా, ఛత్తీస్‌గఢ్ నుంచి అనేక మంది వచ్చి ఇక్కడ బీఈడీ అడ్మిషన్లు పొందుతున్నారు. అలాగే మిగిలిన ఉన్నత విద్య కోర్సుల్లోనూ చాలా మంది సక్రమంగా తరగతులకు హాజరుకావట్లేదు. ఈ హాజరు అక్రమాలకు చెక్ పెట్టాలని నిర్ణయించిన ఉన్నత విద్యాశాఖ వచ్చే విద్యా సంవత్సరం నుంచి అన్ని కోర్సుల్లో విద్యార్థులు, ఫ్యాకల్టీకి ముఖ ఆధారిత హాజరును తప్పనిసరి చేసింది.

### పాలక మండళ్లు మార్చేయాలని నిర్ణయం

ఉన్నత విద్యాశాఖను ప్రక్షాళన చేసిన ప్రభుత్వం.. తాజాగా విశ్వవిద్యాలయాలపై దృష్టి సారించింది. బోధన, పాలనాపరమైన విధాన నిర్ణయాలకు అడ్డంకిగా మారిన ప్రస్తుత పాలక మండళ్లన్నిటినీ మార్చేయాలని కీలక నిర్ణయం తీసుకుంది. అన్ని యూనివర్సిటీలకు కొత్త ఎగ్జిక్యూటివ్ కౌన్సిళ్ల(ఈసీ) నియామకాలు మొదలుపెట్టింది కూడా. 2023 సెప్టెంబరులో జగన్ ప్రభుత్వం అన్ని యూనివర్సిటీలకు ఈసీలను నియమించింది. వాటి కాలపరిమితి మరో ఆరు నెలలు ఉంది. అయితే ప్రభుత్వం మారిన తర్వాత ఎక్కడా ఈసీ సమావేశాలు జరగడంలేదు. గత ప్రభుత్వంలో నియమించిన ఈసీ సభ్యులతో ఇబ్బందులు తలెత్తుతున్నాయని వర్సిటీల అధికారులు వాదిస్తున్నారు. ఉన్నత విద్యాశాఖ కార్యదర్శి, ఉన్నత విద్యామండలి చైర్మన్, ఆర్థిక శాఖ ప్రతినిధి లాంటి ఎక్స్ అఫిషియో సభ్యులు, వర్సిటీ వీసీ, రిజిస్ట్రార్, వర్సిటీ అఫిలియేటెడ్ కాలేజీల ప్రతినిధులతో పాటు పరిశ్రమలు, విద్యా రంగం నుంచి ఒక్కొక్కరు, ఇతర ప్రముఖ ప్రతినిధుల కోటాలో కొందరు ఈసీ సభ్యులుగా నియమితులయ్యారు. ప్రభుత్వం మారిన తర్వాత చాలా యూనివర్సిటీల్లో ఈసీ సమావేశాలు నిర్వహించలేదు. నిబంధనల ప్రకారం మూడు నెలలకోసారి వీటి సమావేశాలు జరగాలి. రెండేళ్లు అవుతున్నా చాలా చోట్ల సమావేశాల్లేవు. ఈసీ ఆమోదం లేకుండా వార్షిక బడ్జెట్ ఖర్చు చేయకూడదు. అయినా ఖర్చులు చేస్తున్నారు. బోధనాపరమైన మార్పులకూ ఈసీ ఆమోదం లభించడం లేదు. ఉన్నత విద్య ఉపాధికి బాటలు వేయాలన్న ఉద్దేశంతో.. ఈసీల్లో ప్రముఖ పారిశ్రామికవేత్తలకు అవకాశం కల్పించాలని మంత్రి లోకేశ్ సూచించారు. ఆయన సూచనలను ప్రామాణికంగా తీసుకుని కొత్త ఈసీల నియామకానికి ఉన్నత విద్యాశాఖ చర్యలు చేపట్టింది. అలాగే గత ప్రభుత్వంలో నియమితులైన రిజిస్ట్రార్లు, రెక్టార్లలో కొందరిని మార్చాలని కూడా నిర్ణయం తీసుకుంది.

### సిబ్బంది విభజనకు ప్రతిపాదన

జేఎన్‌టీయూ కాకినాడను విభజించి జేఎన్‌టీయూ గురజాడ(విజయనగరం)ను 2022లో ఏర్పాటుచేసినా.. ఇప్పటికీ సిబ్బంది విభజన జరుగలేదు. దీంతో ఇప్పుడు లోకేశ్ దీనిపై దృష్టించారు. సిబ్బంది విభజన ప్రతిపాదనలను ఆయన శాఖ తయారుచేసింది. క్యాబినెట్ ఆమోదం కూడా పొందడంతో విభజనకు చర్యలు ప్రారంభించింది.




### బడి నుంచే వృత్తి విద్య

రాష్ట్రంలో పాఠశాల స్థాయి నుంచే విద్యార్థులకు వృత్తి విద్యలో నైపుణ్యం ఇప్పించాలన్న లోకేశ్ ఆదేశం మేరకు అధికార యంత్రాంగం ఈ దిశగా కీలక మార్పులు తీసుకొచ్చింది. ఇప్పుడు రాష్ట్రవ్యాప్తంగా 1,599 పాఠశాలల్లో 3.28 లక్షల మంది 9 నుంచి 12 తరగతుల విద్యార్థులు వృత్తి విద్యను అభ్యసిస్తున్నారు. 6 నుంచి 8 తరగతుల విద్యార్థులు కూడా ప్రీఒకేషనల్ ఎడ్యుకేషన్‌ను నేర్చుకుంటూ వృత్తి విద్యపై అవగాహన పెంచుకుంటున్నారు. దీంతో ఉన్నత విద్యకు వెళ్లే సమయానికే విద్యార్థులకు వృత్తివిద్యపై అవగాహన ఏర్పడి ఉన్నత విద్యలో ప్రయోజనం అదనపు చేకూరనుంది. చంద్రబాబు సీఎంగా ఉన్నప్పుడే 2016-17లో పాఠశాలల్లో వృత్తి విద్యను ప్రారంభించారు. అప్పుడు 8 వేల మంది విద్యార్థులు మాత్రమే ఆ కోర్సులు చదివారు. లోకేశ్ మంత్రి అయ్యాక ఈ సంఖ్య ఏకంగా 3.28 లక్షలకే చేరడం విశేషం. 164 మోడల్ స్కూల్స్, 30 రెసిడెన్షియల్ ఎడ్యుకేషనల్ సొసైటీ పాఠశాలలు, 189 సాంఘీక సంక్షేమ పాఠశాలలు, 26 గిరిజన సంక్షేమ పాఠశాలలు, 20 బీసీ సంక్షేమ పాఠశాలలు, 352 కస్తూర్బా గాంధీ బాలికల విద్యాలయాలు, 670 ఎంపీ, జడ్పీ పాఠశాలలు, 36 మున్సిపల్ పాఠశాలలు, 95 ప్రభుత్వ పాఠశాలలు, 17 ఆశ్రమ పాఠశాలల్లో ఒకేషనల్ కోర్సులు అమలుచేస్తున్నారు. రాబోయే రెండేళ్లలో రాష్ట్రవ్యాప్తంగా ఉన్న 6,500 ఉన్నత పాఠశాలల్లోనూ వృత్తి విద్య కోర్సులు అమలుచేయాలని సమగ్రశిక్ష అభియాన్ లక్ష్యంగా నిర్దేశించుకుంది.

### అనుభవపూర్వకంగా విద్య

అనేక దేశాల్లో పాఠశాల విద్య కేవలం చదవడానికి పరిమితం కాలేదు. అనుభవపూర్వ విద్యా విధానం(ఎక్స్‌పీరిన్షల్ లెర్నింగ్) అమలుచేస్తున్నారు. అంటే విద్యార్థులు పుస్తకాలకు మాత్రమే పరిమితం కాకుండా.. నేర్చుకుంటూనే చదువుకునే విధానం అమల్లో ఉంది. దానివల్ల వృత్తులపై అవగాహన పెరగడంతో పాటు జీవితాంతం గుర్తుండేలా ఈ విద్యా విధానం మేలు చేస్తుంది. మన రాష్ట్రంలోనూ విద్య అంటే ఎంతసేపూ పుస్తకాలతో కుస్తీ పట్టే విధానమే ఉంది. ఆ స్థానంలో అనుభవపూర్వక విద్యా విధానాన్ని అన్ని పాఠశాలలకు విస్తరింపజేయడమే లక్ష్యంగా లోకేశ్ పాఠశాలల్లో వృత్తి విద్య కోర్సులు అమలుచేస్తున్నారు. ఇటీవల రాష్ట్ర స్థాయిలో స్కిల్ పోటీలు కూడా నిర్వహించారు. రాష్ట్రవ్యాప్తంగా 260 స్కిల్ ప్రాజెక్టులు రూపొందించి విజయవాడలో ప్రదర్శించారు.

### అనేక రంగాల్లో కోర్సులు

వివిధ రంగాల్లో కోర్సులను పాఠశాల విద్యలో అమలుచేస్తున్నారు. విద్యార్థులు వారి అభిరుచి ఆధారంగా వాటిని ఎంపిక చేసుకుంటున్నారు. వ్యవసాయం, వస్త్ర పరిశ్రమలు, ఆటోమొబైల్, బ్యూటీ అండ్ వెల్‌నెస్, బ్యాంకింగ్- ఆర్థిక సేవలు, ఎలక్ట్రానిక్స్, ఫుడ్ ప్రాసెసింగ్, ఆరోగ్య సంరక్షణ, ఐటీ, రిటైల్, విద్యుత్ రంగాల్లో వృత్తి విద్య కోర్సులు అమలుచేస్తున్నారు. వాటిని నేర్పించడం ఒక్కటే కాకుండా ఇన్‌టర్న్‌షిప్‌లు, ఇండస్ట్రియల్ విజిట్ అమలుచేస్తున్నారు. విద్యార్థులను ఆయా పరిశ్రమలు, వ్యాపార సంస్థలకు తీసుకెళ్లి అవగాహన కల్పిస్తున్నారు. వస్త్ర వ్యాపారంలో అమ్మకాలు, హెల్త్ కేర్‌లో రోగికి బీపీ, ఇతర ప్రాథమిక అంశాల పరిశీలన లాంటివి నేర్పుతున్నారు. మొత్తంగా 11 ట్రేడుల్లో 27 ఉద్యోగాలకు సంబంధించిన అంశాలపై కోర్సులు అమలుచేస్తున్నారు. ఏవైనా కారణాలతో ఎవరైనా ఉన్నత విద్యలో ముందుకు సాగకపోయినా వృత్తి విద్యను మెరుగుపరుచుకుని ఉపాధి పొందే అవకాశం ఏర్పడుతుంది.

### సౌకర్యాలతో బోధన

2016-17లో వృత్తి విద్య కోర్సులు ప్రారంభించినా సౌకర్యాలు లేకుండానే కోర్సులు ప్రారంభించారు. కూటమి ప్రభుత్వం ఇందులో సమూల మార్పులు తీసుకొచ్చింది. మంత్రి లోకేశ్ ఆదేశాలతో సౌకర్యాల కల్పన మొదలుపెట్టారు. 2,701 పాఠశాలల్లో ల్యాబ్‌లు ఏర్పాటుచేశారు. 41 పాఠశాలల్లో హబ్ అండ్ స్పోక్ విధానంలో ల్యాబ్‌లు నిర్మించారు. వృత్తి విద్య బోధనకు పూర్తిస్థాయిలో ట్రైనర్లను నియమించారు. వారికి కంప్యూటర్ ఆధారిత పరీక్షలు నిర్వహించిన తర్వాతే విధుల్లోకి తీసుకున్నారు. దీంతో ఎక్కడా ట్రైనర్ల కొరత లేదు. జాతీయ స్థాయిలో పాఠశాల స్థాయి వృత్తి విద్యకు పూర్తిస్థాయిలో పుస్తకాలు అందుబాటులో లేవు. దీంతో రాష్ట్రంలో 38 పాఠ్యపుస్తకాలను ట్రైనర్ల ద్వారానే రూపొందించడం గమనార్హం.

### మార్కుల మెమోలో వృత్తి విద్య

2026-27 విద్యా సంవత్సరం నుంచి పాఠశాల విద్యలో వినూత్న మార్పు తీసుకురానున్నారు. ప్రస్తుతం టెన్త్ మార్కుల మెమోల్లో సబ్జెక్టుల మార్కులే ఉంటున్నాయి. ఇకపై విద్యార్థి నేర్చుకున్న వృత్తి విద్య కోర్సు మార్కులు కూడా జత చేయనున్నారు. దీనివల్ల విద్యార్థికి అధికారికంగా వృత్తి కోర్సులో సర్టిఫికేషన్ లభిస్తుంది. విద్యార్థులు చదువుతూ ఊహించుకుంటూ నేర్చుకోవడం వేరు. స్వయంగా చేతులతో పనిచేస్తూ నేర్చుకోవడం వేరు. వారి పాఠశాల విద్య పూర్తయ్యే నాటికి చేతిలో వృత్తి విద్య సర్టిఫికెట్ ఉండటంతో పాటు జీవితంలో ముందుకు సాగే నైపుణ్యంపై అవగాహన ఏర్పడుతుంది. పుస్తకాలు జ్ఞానానికి మార్గం చూపితే, నైపుణ్యం అనేది జీవించడానికి ఆధారంగా మారుతుంది. ఉన్నత విద్యలో ఇవే వృత్తి విద్య కోర్సులు చదివే వారు ఇన్నోవేషన్ దిశగా అడుగులు వేస్తారు. విద్యార్థులు స్వయంగా పనిచేస్తూ నేర్చుకోవాలన్నది ప్రభుత్వ లక్ష్యం.

టెన్త్ రిజల్ట్స్‌లో బెస్ట్

# సగర్వంగా నిల'బడి'

పెర్ఫార్మెన్స్‌లో ఫస్ట్

LEAP

షైనింగ్ స్టార్స్‌కు అభినందనలు... టీచర్లు, సిబ్బందికి ధన్యవాదాలు...

అమ్మలా శిక్షణ.. నాన్నలా రక్షణ.. స్నేహపూర్వక బోధన..

## ప్రభుత్వ బడుల్లో పిల్లలను చేర్పించండి..

వారి బంగారు భవితకు బాటలు వేయండి..



దుల్ల చిన్నారి
జెడ్పీ హైస్కూల్, సంపర



సిరిగినీడి రిషిత లక్ష్మీ నిహారిక
జెడ్పీ హైస్కూల్, సమంతకుర్రు



బవిరెడ్డి దివ్య తేజశ్రీ
జెడ్పీ హైస్కూల్ (గర్ల్స్), కొల్లూరు



తనకంటి సాయిశ్రీ
ఎంజెపీఏపీ బీసీ వెల్ఫేర్ రెసిడెన్షియల్ స్కూల్ (గర్ల్స్) నెరవాడ



ఎస్ దిషిత సాయి
జెడ్పీ హైస్కూల్
వరదయ్యపాలెం



నంద్యాల కార్తీక
జెడ్పీ హైస్కూల్
పి లక్ష్మీవాడ



పత్రి హర్షిణి
జెడ్పీ గర్ల్స్ హైస్కూల్, తుని



ఆర్.డి వైష్ణవి
జెడ్పీ హైస్కూల్ (గర్ల్స్)
హెచ్.ఎస్. కోటపల్లి (పీలేరు)



కోల లక్ష్మీ వెంకటేశ్వర్
జెడ్పీ హైస్కూల్,
నాగులగుట్టపల్లి (సురభి)



గాలిదేవర హర్షిణి సత్యదుర్గ
జెడ్పీ హైస్కూల్, పి లక్ష్మీవాడ





కొర్రకూటి యశ్విత
బీఎస్ఆర్ఎన్ జెడ్పీ హైస్కూల్
నాగుల వెల్లటూరు



వేగిరాజు కావ్య హాసిని
మున్సిపల్ గర్ల్స్ హైస్కూల్
శ్రీనగర్, కాకినాడ



మహమ్మద్ ఏ ఫర్హీన్
ఎస్టీబీ ఇంగ్లీష్ మీడియం హైస్కూల్
బీఎన్ స్ట్రీట్, విజయవాడ



జారీచేసిన వారు: సంచాలకులు, సమాచార, పౌర సంబంధాల శాఖ, ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం

పాఠశాల విద్యాశాఖ, ఆంధ్రప్రదేశ్

VOICE OF TELUGU PEOPLE
NAMASTEANDHRA.COM
FOR THE STATE # OF THE STATE # BY THE STATE
నమస్తే ఆంధ్ర.కామ్

# పేదల ఇళ్లనూ వదలని రాబందులు

## గృహ నిర్మాణంలో జగన్ అండ్ కో వేల కోట్ల దోపిడీ

- » కాంట్రాక్టులన్నీ వైసీపీ వాళ్లకే
- » ఇళ్లు కట్టకున్నా అడ్డగోలుగా చెల్లింపులు
- » సెంట్రల్ ప్రొక్యూర్‌మెంట్ విధానంలో
- » స్టీలు, సిమెంట్, మెటీరియల్స్ కొనుగోలు
- » వీటి విలువ రూ.25 వేల కోట్లకు పైనే
- » అవన్నీ 500 ప్రైవేటు గోడౌన్లలో డంప్
- » అక్కడే తుప్పుపట్టిపోతున్న వైనం
- » నిగ్గుతేల్చిన విజిలెన్స్ నివేదిక
- » హౌసింగ్ ఉన్నతాధికారులు సేఫ్..
- » కింది స్థాయివారికే నోటీసులు



నవ్యాంధ్రలో జగన్ అధికారం కుప్పకూలి రెండేళ్లు కావస్తున్నా.. ఆ ఐదేళ్లలో జరిగిన అవినీతి కంపు ఇంకా వదలడం లేదు. ప్రతి శాఖనూ నిట్టనిలువునా దోచుకున్న జగన్ అండ్ కో.. చివరకు పేదల ఇళ్ల నిర్మాణంలోనూ భారీగా దోపిడీకి పాల్పడింది. సెంటు స్థలాల సేకరణలో అడ్డగోలుగా వైసీపీకి నేతలకు దోచిపెట్టిన వైసీపీ సర్కారు.. ఇళ్ల నిర్మాణంలో మరింత అవినీతికి తెరలేపింది. దాని హయాంలో గృహనిర్మాణ శాఖలో జరిగిన అవినీతి, అక్రమాల నిగ్గు తేలుస్తూ విజిలెన్స్ ఇచ్చిన నివేదిక ప్రకంపనలు పుట్టిస్తోంది. ముఖ్యంగా ఆప్షన్–3 ఇళ్ల నిర్మాణ బాధ్యతలు చేపట్టిన కాంట్రాక్టులు, హౌసింగ్ అధికారులు కుమ్మక్కై రూ.వేల కోట్లు కొట్టేసిన వైనం బహిర్గతమైంది. 'దోచుకున్నోళ్లకు.. దోచుకున్నంత' అనే రీతిలో అడ్డగోలుగా దోపిడీ సాగింది. విజిలెన్స్ విభాగం రాష్ట్రవ్యాప్తంగా అన్ని జిల్లాల్లోనూ విచారణ చేపట్టింది. ప్రతి చోటా కాంట్రాక్టర్ల అవతారమెత్తిన వైసీపీ నాయకులు, హౌసింగ్ అధికారులు కుమ్మక్కై పేదల ఇళ్లకు కేంద్రం విడుదల చేసిన రూ. వేల కోట్లు స్వాహా చేసిన తీరుపై ప్రభుత్వానికి ప్రాథమిక నివేదిక సమర్పించింది. విచారణ ఇంకా కొనసాగిస్తూనే.. అక్రమాలకు పాల్పడిన హౌసింగ్ అధికారుల జాబితాలను రూపొందించి, వారందరిపై వెంటనే క్రమశిక్షణ చర్యలు తీసుకోవాలని ప్రభుత్వానికి సిఫారసు చేసింది. వారి సహకారంతో భారీ మొత్తాల్లో ముందుగానే బిల్లులు తీసేసుకుని పేదలకు ఇళ్లు కట్టని కాంట్రాక్టర్ల నుంచి అదనపు మొత్తాలను రికవరీ చేయాలని కూడా సూచించింది. ఫలితంగా జగన్ అండ్ కోతో చేతులు కలిపిన అధికారులు ఇప్పుడు మూల్యం చెల్లించుకోవాల్సి వస్తోంది. అక్రమాలకు పాల్పడినట్లు విజిలెన్స్ గుర్తించిన హౌసింగ్ ఏఈలు, డీఈలు, డీఈఈలు, ఈఈలు, డీహెచ్‌హెచ్‌లతో పాటు పదవీ విరమణ చేసిన అధికారులకు హౌసింగ్ కార్పొరేషన్ ఎండీ అరుణ్‌బాబు షోకాజ్ నోటీసులు జారీ చేశారు. ఈ ఇంజనీర్లు పది మందో ఇరవై మందో కాదు.. ఏకంగా 400 మందికి పైగా ఉన్నారు. అంటే అణువణువునా అవినీతి విస్తరించిందని తేటతెల్లమవుతోంది. ఇళ్లు నిర్మించకుండా వెళ్లిపోయిన కాంట్రాక్టర్లతో వెంటనే పూర్తి చేయించాలని.. లేదంటే అదనంగా చెల్లించిన ప్రభుత్వ ధనాన్ని వారి నుంచి రికవరీ చేయాలని షోకాజ్ నోటీసుల్లో పేర్కొన్నారు. ఏదీ చేయకపోతే సంబంధిత ఇంజనీర్ల జీతాల నుంచి లేదా రిటైర్‌మెంట్ బెనిఫిట్స్ నుంచి రికవరీ చేసుకుంటామని హెచ్చరించారు. ముందే డబ్బులు తీసుకుని ఇళ్లు కట్టకుండా పోయిన కాంట్రాక్టర్లపై ఎక్కడికక్కడ పోలీసు స్టేషన్లలో కేసులు కూడా పెట్టాలని గృహ నిర్మాణశాఖ ప్రత్యేక సీఎస్ అజయ్ జైన్ మౌఖిక ఆదేశాలు జారీ చేశారు. దీంతో ఆ శాఖలో రాష్ట్రవ్యాప్తంగా కలకలం చెలరేగుతోంది. వాస్తవానికి వైసీపీ నేతలకు కాంట్రాక్టులు కట్టబెట్టడంలో, దోపిడీకి చేయూతనివ్వడంలో ఈయనదే కీలక పాత్ర. ఈయన్ను వదిలేసి తమకు నోటీసులు ఇవ్వడంపై ఇంజనీర్లు ఆగ్రహం వ్యక్తంచేస్తున్నారు.

### ప్రభుత్వం ఇళ్లు కట్టి ఇస్తుందని నమ్మి..

ఇళ్లు కట్టుకోలేని పేదలకు ప్రభుత్వమే ఇళ్లు కట్టించి ఇస్తుందని నాటి సీఎం జగన్ ఇచ్చిన హామీతో రాష్ట్రవ్యాప్తంగా 3.51 లక్షల మంది నిరుపేద లబ్ధిదారులు ఆప్షన్–3ని ఎంపిక చేసుకున్నారు. ఈ ఇళ్ల నిర్మాణ పనులను కాంట్రాక్టర్లకు అప్పగించాలని వైసీపీ ప్రభుత్వం నిర్ణయించింది. దీంతో అన్ని జిల్లాల్లో వైసీపీ నాయకులు కాంట్రాక్టర్ల అవతారమెత్తారు. వాళ్లకు ఇళ్ల కాంట్రాక్టులు ఇవ్వాలని నాటి ప్రభుత్వ పెద్దలు చెప్పడమే ఆలస్యం.. హౌసింగ్ కార్పొరేషన్ అధికారులు నిబంధనలను పక్కనబెట్టి.... టెండర్లు, అగ్రిమెంట్లు, పూచీకత్తులు (ఈఎండీ) ఏమీ



లేకుండానే రూ.వేల కోట్ల విలువైన పనులను వైసీపీ కాంట్రాక్టర్లకు కట్టబెట్టేశారు. నిర్మాణ రంగంలో కనీస పరిజ్ఞానం, అనుభవం కూడా లేని సాధారణ వ్యక్తులకు కూడా కాంట్రాక్టులు అప్పగించారు. పనిలో పనిగా కొంతమంది హౌసింగ్ అధికారులు సైతం ఆయా జిల్లాల్లో తమ బంధువులు, బినామీల పేర్లతో కాంట్రాక్టులు తీసుకున్నారు. ప్రభుత్వ పనులు దక్కించుకున్న కాంట్రాక్టర్లు ముందుగా పెట్టుబడి పెట్టి ఆ పనులు పూర్తి చేస్తే.. వాటి నాణ్యతా ప్రమాణాలను పరిశీలించిన తర్వాత దశల వారీగా బిల్లులు మంజూరు చేయడం చూశాం. కానీ జగన్ ప్రభుత్వంలో మాత్రం అంతా రివర్స్. కాంట్రాక్టర్లు సొంత డబ్బు ఖర్చు పెట్టాల్సిన అవసరం లేకుండా.. ముందుగానే ఒక్కో ఇంటికి బేస్‌మెంట్ నిర్మాణానికే రూ.70 వేల చొప్పున అడ్వాన్సులు చెల్లించారు. రూ. కోట్ల ధనం అయాచితంగా వచ్చి పడడంతో వైసీపీ కాంట్రాక్టర్లందరూ పండగ చేసుకున్నారు. పది కాలాలపాటు పదిలంగా నిలబడాల్సిన పేదల ఇళ్లకు అత్యంత నాసిరకంగా బేస్‌మెంట్లు నిర్మించి, వాటిలో మట్టి కూడా నింపకుండా వదిలేశారు. ఈ అక్రమాలన్నీ కళ్ల ముందు కనబడుతున్నా హౌసింగ్ అధికారులు బేస్‌మెంట్ల నాణ్యత ప్రమాణాల గురించి కనీసం పట్టించుకోకుండా తర్వాతి దశలు (ప్లింత్ బీమ్, లింటల్ స్టేజ్) కోసం మళ్లీ ఒక్కో ఇంటికి రూ.20 వేలు చొప్పున మరోసారి కాంట్రాక్టర్లకు మొబిలైజేషన్ అడ్వాన్సులు చెల్లించారు. సెంటు, సెంటున్నర స్థలంలో పేదలకు నిర్మించే ఒక్కో ఇంటి యూనిట్ విలువే రూ.1.80 లక్షలు కాగా.. వాటి పనులు ప్రారంభించకముందే హౌసింగ్ కార్పొరేషన్ అధికారులు అడ్వాన్సుల కింద ఒక్కో ఇంటికి రూ.90 వేలు చొప్పున చెల్లించేశారు. కాంట్రాక్టర్లు తర్వాత తూతూ మంత్రంగా గోడలు కట్టేసి.. తర్వాత ఎక్కడి పనులు అక్కడే వదిలేసి వెళ్లిపోయారు. దాంతో రాష్ట్రవ్యాప్తంగా ఆప్షన్–3 ఇళ్లు దాదాపుగా పునాదులకే పరిమితమయ్యాయి. జగన్ ప్రభుత్వ హయాంలో ప్రధానమంత్రి ఆవాస్ యోజన (అర్బన్+గామీణ్) పథకం కింద రాష్ట్రానికి 23 లక్షల ఇళ్లు మంజూరు కాగా.. ఆయన దిగిపోయే నాటికి కేవలం 5 లక్షల ఇళ్లే పూర్తయ్యాయి. వాటిలో చాలా ఇళ్లకు ఫినిషింగ్ వర్కులు పూర్తి కాకపోవడం, ఊళ్లకు దూరంగా, లోతట్టు ప్రాంతాల్లో కనీస మౌలిక సదుపాయాలు కూడా లేని జగనన్న కాలనీల్లో నివాసయోగ్యంగా లేని ఆ ఇళ్లలో నివాసం ఉండేందుకు లబ్ధిదారులు ఆసక్తి చూపడం లేదు. ఫలితంగా ఆ ఇళ్లన్నీ నిరుపయోగంగా పడి ఉన్నాయి. మిగిలిన 18 లక్షల ఇళ్ల నిర్మాణం అర్ధాంతరంగా ఆగిపోయింది. అయినప్పటికీ వాటిని పూర్తి చేస్తున్నట్లుగా హౌసింగ్ అధికారులు ఆన్‌లైన్‌లో స్టేజ్ అప్‌డేషన్ చేసేస్తూ.. నిధులు డ్రా చేసేసుకున్నారు.

### తోపుదుర్తి సంస్థకు దోచిపెట్టింది 80 కోట్లు

అనంతపురం జిల్లాకు చెందిన వైసీపీ నేత, నాటి రాప్తాడు ఎమ్మెల్యే తోపుదుర్తి ప్రకాశ్‌రెడ్డి కుటుంబానికి చెందిన రాక్రీట్ ఇన్‌ఫ్రాస్ట్రక్చర్స్ అండ్ లాజిస్టిక్స్ ప్రైవేట్ లిమిటెడ్‌కు విజయనగరం, విశాఖపట్నం, ఏలూరు, ఎన్టీఆర్, గుంటూరు, అనంతపురం, కడప జిల్లాల్లో ఏకంగా 51,633 ఆప్షన్–3 ఇళ్ల నిర్మాణ కాంట్రాక్టును కట్టబెట్టారు. ఈ సంస్థ ఇళ్లు పూర్తిచేయలేదు. అయినా హౌసింగ్ అధికారులు ఏకంగా రూ.80.53 కోట్లకు పైగా ప్రభుత్వ ధనాన్ని అదనంగా చెల్లించారు. ఈ విషయాన్ని విచారణలో నిగ్గు తేల్చిన విజిలెన్స్ ఈ అదనపు మొత్తాన్ని రాక్రీట్ సంస్థ నుంచి రికవరీ చేయాలని ప్రభుత్వానికి సిఫారసు చేసింది. నెల్లూరు జిల్లాలో పేదల ఇళ్లు నిర్మించకుండానే 178 మంది కాంట్రాక్టర్లకు రూ.63 కోట్లు ఎక్కువ చెల్లించారు. ఎప్పుడో ఏళ్ల క్రితం పేదలు కట్టుకున్న పాత ఇళ్లకు కూడా హౌసింగ్ అధికారులు రూ.36 కోట్లకు పైగా బిల్లులు మంజూరు చేసినట్లు విజిలెన్స్ గుర్తించింది. నెల్లూరు జిల్లాకు చెందిన జేఎన్ఆర్ కన్‌స్ట్రక్షన్స్‌కు విశాఖపట్నం, కాకినాడ, తూర్పుగోదావరి, పల్నాడు, ప్రకాశం, నెల్లూరు, తిరుపతి, అనంతపురం, కర్నూలు, కడప జిల్లాల్లో 75 వేలకు పైగా ఆప్షన్–3 ఇళ్ల నిర్మాణ కాంట్రాక్టును అప్పగించారు. అజాయా వెంచర్స్ అనే మరో సంస్థకు విశాఖపట్నం, కాకినాడ, కోనసీమ, పశ్చిమగోదావరి, ఏలూరు, ఎన్‌టీఆర్, నెల్లూరు జిల్లాల్లో 23 వేలకు పైగా ఇళ్ల కాంట్రాక్టును కట్టబెట్టారు. ఇలా అన్ని జిల్లాల్లో అస్మదీయులకే కాంట్రాక్టులిచ్చారు. గత ప్రభుత్వ పెద్దల సిఫారసులతో కాంట్రాక్టులు పొందిన వీరంతా రూ. వందల కోట్లలో అడ్వాన్సులు, మెటీరియల్స్ తీసేసుకుని ఇళ్లు నిర్మించకుండా చేతులెత్తేశారు. కొందరైతే కొన్ని నెలలుగా అజ్ఞాతంలోకి వెళ్లిపోయారు. వీందరిపై ఎక్కడికక్కడ పోలీసు స్టేషన్లలో కేసులు పెట్టాలని హౌసింగ్ కార్పొరేషన్ ఉన్నతాధికారులు.. జిల్లా అధికారులకు ఆదేశాలు జారీ చేశారు.

### 30 వేల టన్నుల స్టీలా?

పేదల ఇళ్ల నిర్మాణం కోసమంటూ నాటి హౌసింగ్ కార్పొరేషన్ ఉన్నతాధికారులు సెంట్రల్ ప్రొక్యూర్‌మెంట్ విధానంలో దాదాపు 30 వేల టన్నుల స్టీలు, అంతకు మించి సిమెంట్(భారతి సిమెంట్)ను ఒకేసారి కొనుగోలు చేసేసి రాష్ట్రవ్యాప్తంగా అన్ని జిల్లాల్లోని గోడౌన్లలో డంప్ చేసేశారు. ఇళ్ల నిర్మాణానికి వినియోగించే ఇనుప గుమ్మాలు, కిటికీలు, ఫ్లైవుడ్ డోర్ షట్టర్లు, ఎలక్ట్రిసిటీ, ప్లంబింగ్ సామాన్లు.. ఇలా 18 రకాల గృహోపకరణాలను కూడా లబ్ధిదారుల ప్రమేయం లేకుండా ఒకేసారి కొనుగోలు చేసి గోడౌన్లలో పడేశారు. భారీగా వచ్చే కమీషన్ల కోసం కక్కుర్తిపడి రూ.25 వేల కోట్లకు పైగా విలువైన మెటీరియల్స్‌ను ఒకేసారి కొనేశారు. వాటిని నిల్వ చేయడానికి అన్ని జిల్లాల్లో దాదాపు 500 ప్రైవేటు గోడౌన్లను అద్దెకు తీసుకున్నారు. నాలుగేళ్లుగా ఆ గోడౌన్లలో పడి ఉన్న రూ. వేల కోట్ల విలువైన ఆ మెటీరియల్ మొత్తం తుప్పు పట్టి, చెదలు పట్టి వాడడానికి పనికి రాకుండా పోయింది. ఇప్పటికీ ఆ గోడౌన్లకు హౌసింగ్ కార్పొరేషన్ ప్రతి నెలా రూ.10 కోట్ల చొప్పున అద్దెలు చెల్లిస్తుండడం విశేషం.

### తప్పులన్నీ మాపై నెట్టేస్తారా?

ఈ అక్రమాలన్నీ హౌసింగ్ ఉన్నతాధికారుల అండదండలతోనే జరిగాయి. కానీ దిగువ స్థాయి ఇంజనీర్లను బాధ్యులను చేయడం గమనార్హం. ముఖ్యంగా ప్రత్యేక సీఎస్ అజయ్ జైన్ ఒకప్పుడు సమర్థ అధికారిగా పేరుపొందారు. చంద్రబాబు హయాం(2014–19)లో విద్యుత్ వ్యవస్థను గాడిలో పెట్టినందుకు జాతీయ స్థాయిలో ప్రశంసలు లభించాయి. అప్పటి కేంద్ర విద్యుత్ మంత్రి ఆర్‌కే సింగ్.. అజయ్ జైన్‌ను కేంద్రానికి పంపాలని అప్పటి సీఎం చంద్రబాబును కోరారు కూడా. అలాంటి వ్యక్తి కూడా జగన్ హయాంలో అవినీతి రొచ్చులో కూరుకుపోయారు. స్కిల్ డెవలప్‌మెంట్ కేసులో చంద్రబాబును అక్రమంగా అరెస్టు చేయడానికి ఆయన ఇచ్చిన తప్పుడు సాక్ష్యం కూడా ఒక కారణం. జగన్ హయాంలో హౌసింగ్ ముఖ్య కార్యదర్శిగా పనిచేసిన ఆయనే.. వైసీపీ నేతలకు ఇళ్ల కాంట్రాక్టులు కట్టబెట్టడంలో కీలక భూమిక నిర్వహించారు. అప్పటి హౌసింగ్ కార్పొరేషన్ ఎండీ భరత్ గుప్తా కూడా బాధ్యుడేనని, ఆయనపై తగిన చర్యలు తీసుకోవాలని విజిలెన్స్ సిఫారసు చేసింది. ఈ అక్రమ వ్యవహారాలన్నీ అజయ్ జైన్‌కు తెలిసే జరిగాయని కూడా నివేదికలో పేర్కొంది. అయితే తప్పులన్నింటినీ క్షేత్రస్థాయి అధికారులపైకి నెట్టేసి.. ఉన్నతాధికారులు తప్పించుకునేందుకు ప్రయత్నిస్తున్నారని షోకాజ్ నోటీసులు అందుకున్న ఏఈలు, డీఈలు, డీఈఈలు, ఈఈలు, డీహెచ్‌లు ఆరోపిస్తున్నారు. ఉన్నతస్థాయిలో అజయ్ జైన్, ఎండీ, జేఎండీ, జాయింట్ కలెక్టర్లు, హౌసింగ్ పీడీలు ఎప్పటికప్పుడు జారీ చేసిన ఆదేశాలనే తాము అనుసరించామని, కాంట్రాక్టర్లకు చెల్లింపులు చేసే అధికారం, అవకాశం తమకు లేవని వారు స్పష్టం చేస్తున్నారు. ఈ నేపథ్యంలో చంద్రబాబు ప్రభుత్వం ఉన్నతాధికారులపై చర్యలకు ఉపక్రమిస్తోంది.



కష్టసుఖాల్లో ఒకరికొకరు అండగా నిలుస్తూ,
మీ వైవాహిక జీవితం అందరికీ ఆదర్శంగా
నిలవాలని ఆకాంక్షిస్తూ... **కిరణ్ & పుష్ప** లకు
వివాహ మహోత్సవ శుభాకాంక్షలు.



**Radhakrishna Ravi**
President, NRI TDP, Gulf council



Smt. **Deepika Raavi**
Director, Rithra Infra Ltd & M.Al Janoob Co.,
Saudi Arabia





# నవ్యాంధ్రకు నవశకం

» చంద్రబాబు విజన్.. లోకేశ్ చొరవ.. పవన్ సహకారం.. మోదీ అండతో.. వైజాగ్‌కు గూగుల్
» 'గూగుల్ క్లౌడ్ ఇండియా ఏఐ హబ్'కు శంకుస్థాపన
» ఉత్తరాంధ్రలో ఇక రివర్స్ వలసలన్న సీఎం
» 2028 సెప్టెంబరు 28న డేటా సెంటర్ ప్రారంభోత్సవం

ఏపీ గడపలోకి గూగులమ్మ అడుగుపెట్టింది! ప్రపంచమంతా తనకు కావాల్సినదాని కోసం గూగుల్‌ను ఆశ్రయిస్తే.. గూగుల్ సంస్థ తన డేటా సెంటర్ కోసం మన వైజాగ్‌కు వచ్చింది. విశాఖ జిల్లా భీమిలి నియోజకవర్గం ఆనందపురం మండలం తర్లువాడలో ఒక గిగావాట్ డేటా సామర్థ్యంతో తలపెట్టిన 'గూగుల్ క్లౌడ్ ఇండియా ఏఐ హబ్' శంకుస్థాపన కార్యక్రమంతో.. నవ్యాంధ్రలో నవశకం ఆరంభమైంది. అసలే రాష్ట్రవిభజనతో కుదేలై.. 2019 నుంచి 2024 నడుమ సాగిన అరాచక, దుర్మార్గ, రాక్షస పాలనతో అతలాకుతలమైపోయిన ఆంధ్రప్రదేశ్ మళ్లీ విజనరీ నాయకుడు నారా చంద్రబాబు నాయుడి దార్శనికతతో ఇప్పుడిప్పుడే గాడిలో పడుతోంది. అందుకు నిదర్శనమే వైజాగ్‌కు గూగుల్ డేటా సెంటర్. మైక్రోసాఫ్ట్‌ను.. ఆ సంస్థ అధిపతి బిల్‌గేట్స్‌ను హైదరాబాద్‌కు రప్పించడం ద్వారా దాదాపు పాతికేళ్ల క్రితం భాగ్యనగరం భాగ్యాన్ని మార్చిన చంద్రబాబు మరోసారి అదే తరహాలో చరిత్ర సృష్టించడానికి సిద్ధమయ్యారు. దానికి నాందీవాచకమే గూగుల్ డేటా సెంటర్‌కు శంకుస్థాపన. అందునా.. వలసలకు పెట్టింది పేరైన ఉత్తరాంధ్ర ప్రాంతంలో ఈ బృహత్తర ప్రాజెక్టు రావడం వెనుక చంద్రబాబు విజన్ ఉంటే.. లోకేశ్ చొరవ, జనసేనాని పవన్ కల్యాణ్ సహకారం.. ప్రధాని మోదీ అండ కీలకంగా పనిచేశాయి. గూగుల్ క్లౌడ్ ఇండియా ఏఐ హబ్‌కు శంకుస్థాపన కార్యక్రమం ఆద్యంతం సీఎం చంద్రబాబు ముఖంలో.. రాష్ట్రానికి మేలు జరుగుతోందన్న ఆనందం కనిపించింది. ఈ క్రమంలోనే ఆయనే.. 'ఉత్తరాంధ్ర అంటే గతంలో వలసలు, నిరుద్యోగం, వెనుకబాటు ఉండేవి. ఇప్పుడు ఇక్కడి నుంచి వలసలు కాదు, ఇకపై ఇక్కడికే వలసలొస్తారు. టాలెంట్ మైగ్రేషన్ ముగిసింది.. టాలెంట్ డెస్టినేషన్ మొదలైంది. విశాఖకు గూగుల్ రాకతో అనుబంధ సంస్థలు ఏర్పడి యువతకు ప్రత్యక్షంగా, పరోక్షంగా పెద్ద ఎత్తున ఉద్యోగాలొస్తాయి' అని సగర్వంగా ప్రకటించారు. ఉత్తరాంధ్ర ప్రజలు మంచివారని.. రాష్ట్రాభివృద్ధి కోసం భూములు కోరితే కాదనకుండా సహకరించారని కొనియాడారు. 'సాంకేతిక రంగంలో కొత్త శకానికి ఆంధ్రప్రదేశ్ శ్రీకారం చుడుతున్న రోజుగా 2026 ఏప్రిల్

















28 గుర్తుండిపోతుంది. గూగుల్ రాక విశాఖకే కాదు, రాష్ట్రానికే గేమ్‌ఛేంజర్. 15 బిలియన్ డాలర్ల పెట్టుబడితో.. టెక్నాలజీ రంగంలో ఏపీ తలెత్తుకుని నిలుస్తుంది. ఆసియాలోనే అతిపెద్ద డేటాసెంటర్ ఇది. దేశానికి ఏఐ డేటా గేట్‌వేగా ఏపీ నిలుస్తుంది. సెర్చింజిన్‌గా మొదలైన గూగుల్.. విశాఖ డేటాసెంటర్‌తో మన దేశానికే గ్రోత్ ఇంజిన్ కానుంది. అందరూ గూగుల్‌లో సెర్చ్ చేస్తే.. గూగుల్ ఏపీని వెతుక్కుని విశాఖ వచ్చింది. రాష్ట్ర ప్రభుత్వం పెట్టుబడులు, ఒప్పందాలే కాదు గ్రౌండింగ్‌లోనూ నంబర్ వన్‌గా ఉంది. మిగిలిన నగరాలతో పోలిస్తే విశాఖలో వ్యాపార నిర్వహణ ఖర్చు చాలా తక్కువ. 2025-26లో దేశానికి వచ్చిన పెట్టుబడుల్లో 25.3% ఆంధ్రప్రదేశ్‌కు వచ్చాయి. గూగుల్ డేటాసెంటర్‌ను 2028 సెప్టెంబరు 28న ప్రారంభిస్తాం. గూగుల్, అదానీ, ఎయిర్‌టెల్ లాంటి దిగ్గజ సంస్థలు ప్రాజెక్టును ఇంకా ముందే పూర్తిచేయాలని కోరుకుంటున్నా. 60 రోజుల్లో గోదావరి నీళ్లు అనకాపల్లి, విశాఖకు తీసుకొచ్చేలా చర్యలు తీసుకుంటాం. విద్యుత్‌కు లోటు ఉండదు. 90 గిగావాట్ల గ్రీన్ ఎనర్జీ ప్రాజెక్టులకు ఒప్పందం కుదుర్చుకున్నాం. భోగాపురం విమానాశ్రయాన్ని జులైలో ప్రధాని చేతులమీదుగా జాతికి అంకితం చేస్తాం. 2028 చివరి నాటికి అనకాపల్లిలో ఆర్సెలార్ మిత్తల్ నిప్పన్ స్టీలుప్లాంటు తొలిదశ పూర్తవుతుంది. రెన్యూ ప్రాజెక్టు కూడా సోలార్ ఇంగోట్ వేఫర్ ఉత్పత్తి ప్రారంభిస్తుంది. భవిష్యత్‌లో విశాఖ విశ్వనగరిగా, ఏఐ సిటీగా నిలుస్తుంది' అని సీఎం పేర్కొన్నారు. ఏపీ ప్రభుత్వం అందిస్తున్న స్పీడ్ ఆఫ్ గవర్నెన్స్‌కు గూగుల్ ఏఐ డేటాసెంటర్ నుంచి కూడా సహకారం తీసుకుంటామన్నారు. ''ఇప్పుడు నాకు సీఎంఓలో నలుగురు కార్యదర్శులున్నారు. వీరితోపాటు అదనపు కార్యదర్శిగా ఏఐ అసిస్టెంట్ నాకు సహకరిస్తుంది. గూగుల్‌ను తీసుకురావడంలో మంత్రి లోకేశ్ చొరవ చూపారు. కూటమి అధికారంలోకి వచ్చాక గూగుల్ క్యాంపస్‌కు వెళ్లి చర్చించారు. గూగుల్ విశాఖకు వస్తుందని ఎవరూ ఊహించలేదు. ఆ సంస్థ భారతదేశంలో డేటాసెంటర్ ఏర్పాటుచేయాలని భావించినప్పుడు ప్రధానిని లోకేశ్ కలిశారు. ప్రధాని సహకారంతో విశాఖ గూగుల్ కల సాకారమైంది'' అని సీఎం వివరించారు. 'రెండేళ్ల క్రితం రాష్ట్రానికి చీకటి రోజులు. అప్పుడు పవన్ కల్యాణ్, ప్రధాని నరేంద్ర మోదీతో కలిసి కూటమిగా ముందుకెళ్లాం. దీంతో రాష్ట్రచరిత్ర మారిపోయింది. పారిశ్రామికవేత్తలకు పూర్తి భరోసా ఇస్తున్నాం. మా లక్ష్యాలు చేరుకోవడంలో ఏఐ డేటాసెంటర్ కీలకం కానుంది. నా జీవితంలో గూగుల్ శంకుస్థాపన కార్యక్రమం శాశ్వతంగా గుర్తుంటుంది. భవిష్యత్తులో అభివృద్ధి అన్‌స్టాపబుల్‌గా నిలుస్తుంది' అని సీఎం పేర్కొన్నారు. కాగా.. గూగుల్ డేటా సెంటర్‌కు శంకుస్థాపన జరిగిన రోజే.. 1.5 గిగావాట్ల క్లస్టర్ ఏర్పాటుకు దిగ్గజ సంస్థ రిలయన్స్ ముందుకు రావడం విశేషం. అది కూడా ఏర్పాటైతే విశాఖ.. డేటా సెంటర్లకు కేరాఫ్ చిరునామాగా మారుతుందనడంలో సందేహం లేదు.









# రాష్ట్రానికి శనిలా..
## జగన్ పాలన విధ్వంసం

- » అప్పులపై చంద్రబాబు ప్రభుత్వానికి కాగ్ హెచ్చరిక
- » అంచనాలకు, వాస్తవాలకు పొంతన లేదు
- » ఆర్థిక క్రమశిక్షణ లేదు.. సొంత రాబడీ లేదు
- » రోజువారీ ఖర్చులకూ అప్పులే దిక్కు
- » మొత్తం అప్పుల్లో 24 శాతమే మూలధన వ్యయం
- » జీఎస్‌డీపీ భారీగా పెరిగినా ఆదాయం తగ్గింది

జగన్ చేసిన ఆర్థిక విధ్వంసం కూటమి ప్రభుత్వానికి శనిలాగా పట్టుకుంది. ఆదాయం మాట అటుంచి రోజువారీ ఖర్చులకు కూడా అప్పులు చేయాల్సిన దుస్థితి రెండేళ్లుగా కొనసాగుతోంది. జగన్ తెచ్చిన బడ్జెట్, ఆఫ్-బడ్జెట్ అప్పులు ఎంతలేదన్నా రూ.11.75 లక్షల కోట్లు ఉంటాయి. వీటికి వడ్డీ చెల్లింపులకే తడిసిమోపెడవుతోంది. దీనికితోడు చంద్రబాబు ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలకు మళ్లీ అప్పులే దిక్కవుతున్నాయి. దీనిపై కంపోట్రలర్ అండ్ ఆడిటర్ జనరల్ (కాగ్) రాష్ట్ర సర్కారును హెచ్చరించింది. కూటమి ప్రభుత్వం ప్రవేశపెట్టిన మొదటి బడ్జెట్(2024-25)లో ఆదాయ అంచనాలకు, వాస్తవాలకు చాలా వ్యత్యాసం ఉందని.. ప్రభుత్వానికి ఆర్థిక క్రమశిక్షణ లోపించిందని.. ఆర్థిక స్థిరత్వం లేదని కటువుగా వ్యాఖ్యానించింది. ఇలాగైతే భవిష్యత్ అంధకారమేనని, గడ్డుకాలం తప్పదని తేల్చిచెప్పింది. 2024-25లో జీఎస్‌డీపీ 11 శాతానికిపైగా పెరిగినప్పటికీ రాష్ట్ర ఆదాయం 3 శాతానికి పైగా తగ్గడంపై విస్మయం వ్యక్తం చేసింది. రోజువారీ అవసరాల కోసం అప్పులు చేయాల్సి రావడం రాష్ట్ర ఆర్థిక దుస్థితికి సంకేతమని పేర్కొంది. 2024-25లో అప్పులు 16 శాతం పెరగగా.. మూలధన వ్యయం 12 శాతం తగ్గడం ప్రమాదకరమని వెల్లడించింది. చంద్రబాబు సారథ్యంలో కూటమి ప్రభుత్వం 2024 జూన్ 12న కొలువు తీరింది. అంటే 2024-25లో నాలుగు నెలలు జగన్ విధానాలే కొనసాగాయి. అస్మదీయులకు అడ్డగోలు చెల్లింపులు కొనసాగాయి. కాంట్రాక్టర్లకు చెల్లింపులే కాదు.. అడ్వాన్సులు కూడా ఇచ్చేశారు. దీనిప్రభావం తర్వాతి 8 నెలలపై దారుణంగా పడింది.

### అంచనాలన్నీ తగ్గుముఖం..

కాగ్ నివేదిక ప్రకారం.. 2024-25లో అన్ని మార్గాల ద్వారా ఆదాయం రూ.2,69,928 కోట్లు వస్తుందని రాష్ట్రప్రభుత్వం అంచనా వేయగా.. వాస్తవంగా వచ్చింది రూ.2,49,191 కోట్లు. పన్ను ఆదాయం ద్వారా రూ.1,60,264 కోట్లను అంచనా వేయగా ఖజానాకు వచ్చింది రూ.1,41,515 కోట్లే. రూ.10,576 కోట్ల పన్నేతర ఆదాయానికి గాను.. రూ.5,972 కోట్లు మాత్రమే వచ్చింది. రూ.30,333 కోట్ల గ్రాంట్లకు గాను వచ్చింది రూ.20,188 కోట్లే. అలాగే బడ్జెట్లో రూ.2,35917 కోట్ల రెవెన్యూ వ్యయం అంచనా వేయగా.. రూ.2,27,961 కోట్లకే పరిమితం చేశారు. మూలధన వ్యయాన్ని భారీగా రూ.32,713 కోట్లుగా అంచనా వేసి.. సగమే అంటే రూ.16,141 కోట్లు ఖర్చు చేశారు. లోన్లు, అడ్వాన్సుల రూపంలో రూ.1,298 కోట్లు ఖర్చవుతాయని బడ్జెట్లో పేర్కొన్నారు. వాస్తవానికి రూ.5,032 కోట్లు ఖర్చు చేశారు. రెవెన్యూ లోటు రూ.34,743 కోట్లుగా అంచనా వేశారు కానీ లోటు ప్రమాదకరంగా రూ.60,285 కోట్లకు చేరింది. ద్రవ్యలోటు రూ.68,743 కోట్లకు గాను ఏకంగా రూ.81,071 కోట్లకు పెరిగింది.

### ఏడాదంతా ఓవర్ డ్రాఫ్టే..

2024-25లో రాష్ట్ర ప్రభుత్వం 107 రోజులు ఓవర్‌డ్రాఫ్ట(ఓడీ)లో ఉంటూ రూ.56,631 కోట్లు వాడుకుంది. ఇందుకు గాను ఆర్‌బీఐకి రూ.32 కోట్ల వడ్డీ కూడా చెల్లించింది. 179 రోజుల పాటు వేస్ అండ్ మీన్స్ అప్పు కింద రూ.73,897 కోట్లు వాడుకుని, రూ.82.30 కోట్ల వడ్డీ చెల్లించింది. 71 రోజుల పాటు ఎస్‌డీఎఫ్ అప్పు రూ.42,004 కోట్లు వాడుకుని రూ.188.82 కోట్ల వడ్డీ చెల్లించింది. ఆ ఆర్థిక సంవత్సరంలో ఆర్‌బీఐ నుంచి ఈ 3 రకాల అప్పుల రూపంలో మొత్తం రూ.1,72,532 కోట్లు




వాడుకుంది. రూ.303 కోట్ల వడ్డీ చెల్లించింది. ఖర్చులను ఖజానాకు వచ్చే ఆదాయం పరిధిలోనే ఉంచుకుంటే రెవెన్యూ ఆదాయం, రెవెన్యూ వ్యయం మధ్య వ్యత్యాసం తగ్గి లోటు తగ్గుతుందని కాగ్ సూచించింది. ఎఫ్‌ఆర్‌బీఎం చట్టం ప్రకారం జీఎస్‌డీపీలో రెవెన్యూ లోటును 2.7 శాతానికి తగ్గించుకోవాలన్న లక్ష్యం నెరవేరలేదు. పైగా 3.75 శాతానికి చేరుకుంది. రోజువారీ ఖర్చుల కోసం కూడా అప్పులు చేస్తుండడంతో వడ్డీల భారం పెరిగిపోతోంది. 4 శాతం ఉండాల్సిన ద్రవ్యలోటు 5.05 శాతానికి చేరింది.మొత్తం అప్పులు రూ.81,071 కోట్లకు చేరడం వల్ల మూలధన వ్యయానికి వెసులుబాటు లేకుండా పోయింది. ఆర్థిక స్థిరత్వం ప్రశ్నార్థకంగా మారింది.

### ఆస్తుల కల్పనేదీ?

అప్పులు తేవడం సహజమే అయినా తెచ్చినవాటిని ఏం చేస్తున్నారనేది ప్రశ్న. మూలధన వ్యయానికి వాడితే ఆస్తులు సమకూరతాయి కాబట్టి ఇబ్బంది లేదు. అయితే 2024-25లో అప్పులు 16.08 శాతం పెరిగినా.. మూలధన వ్యయం 12 శాతం తగ్గింది. తెచ్చిన అప్పుల్లో 24 శాతం మాత్రమే మూలధన వ్యయానికి వాడారు. ఇది దీర్ఘకాలిక ఆస్తుల కల్పనపై ప్రతికూల ప్రభావం చూపుతుంది. మూలధన వ్యయం తగ్గించి అప్పులను రెవెన్యూ వ్యయానికి మళ్లించడం, రోజువారీ ఖర్చులకు కూడా అప్పులపై ఆధారపడడం రాష్ట్రానికి ఆర్థిక క్రమశిక్షణ లోపించిందనడానికి ప్రమాదకరమైన సంకేతం.

### వడ్డీ మోత 31,321 కోట్లు

జగన్ చేసి పోయిన అప్పులకు వడ్డీలు కట్టడం తలకుమించిన భారంగా మారింది. 2024-25లో ఏకంగా రూ.31,321 కోట్లు చెల్లించారు. ఈ నేపథ్యంలో అప్పులిచ్చిన సంస్థలతో ఆర్థిక శాఖ ఉన్నతాధికారులు తరచూ సమావేశమై.. వడ్డీలు తగ్గించాలని ప్రాధేయపడుతున్నారు. తగ్గిస్తే చెల్లింపుల కాలాన్ని కుదిస్తామని హామీ



ఇస్తున్నారు. మళ్లీ అవసరానికి ఆ సంస్థల నుంచే అప్పు తీసుకుంటామని చెబుతున్నారు. కొన్ని కంపెనీలు ఇందుకు అంగీకరించి వడ్డీలు తగ్గించడం శుభసంకేతమే. ఇకపోతే.. 2024-25లో వాస్తవంగా ప్రభుత్వం చేసిన ఖర్చు రూ.2,27,961 కోట్లు కాగా.. బడ్జెట్లో రూ.63,678 కోట్లు ఎక్కువగా అంచనా వేశారు. రెవెన్యూ వ్యయంలో కమిటెడ్ వ్యయం 44.34 శాతం ఉంది. కమిటెడ్ వ్యయంలో ఉద్యోగుల వేతనాలకు రూ.41,899 కోట్లు, పెన్షన్ల కోసం రూ.26,952 కోట్లు, వడ్డీ చెల్లింపుల కోసం రూ.31,321 కోట్లు ఉన్నాయి. ఆ ఏడాది పబ్లిక్ డెట్ రూ.78,098 కోట్లు పెరిగింది. దరిమిలా మొత్తం పబ్లిక్ డెట్ రూ.4,93,716 కోట్లకు.. రాష్ట్ర ప్రభుత్వ మొత్తం అప్పులు రూ.5,67,222 కోట్లకు చేరుకున్నాయి. ఆఫ్ బడ్జెట్ అప్పుల సోర్స్ వివరాలను ప్రభుత్వం బడ్జెట్లో పొందుపరచడం లేదు. 2024-25లో ఎలాంటి ఆఫ్ బడ్జెట్ అప్పులూ వాడలేదని, కానీ 2025 మార్చి 31 నాటికి చెల్లించాల్సిన ఆఫ్ బడ్జెట్ అప్పు రూ.27,241 కోట్లు ఉందంటూ కేంద్ర ఆర్థిక శాఖకు రాష్ట్రం సమాచారమిచ్చింది. కేంద్ర ప్రభుత్వ పథకాల నిధుల ఖాతా ఎస్‌ఎన్‌ఏలో 2025 మార్చి 31 నాటికి ఖర్చు చేయని సొమ్ము రూ.1,821.65 కోట్లు ఉంది అయినా రాష్ట్ర ప్రభుత్వం ఆ డబ్బును కేంద్రానికి అప్పగించలేదు. అదే ఏడాది కేంద్ర పథకాల కోసం రూ.14,997.65 కోట్లు జీఐఏ బిల్లుల ద్వారా ఎస్‌ఎన్‌ఏ ఖాతాలకు బదిలీ అయ్యాయి. వాటికి సంబంధించిన వివరణాత్మక వోచర్లు, వాస్తవ ఖర్చును ధ్రువీకరించే పత్రాలు ఏజీ కార్యాలయానికి పంపలేదు. రూ.2,677.64 కోట్ల ఖర్చును మూలధన వ్యయం కింద చూపకుండా రెవెన్యూ వ్యయం కింద చూపించారు.

### ఎడాపెడా గ్యారెంటీలు..

బడ్జెట్‌తో సంబంధం లేకుండా వివిధ ప్రభుత్వ రంగ సంస్థలు, కార్పొరేషన్లకు అప్పులు తెచ్చుకోవడానికి రాష్ట్రప్రభుత్వం గ్యారెంటీలు ఇచ్చింది. కేంద్ర ప్రభుత్వ పథకాల నిర్వహణ కోసం రూ.17,557.54 కోట్లు ఖర్చు చేసింది. ఇందులో కేంద్రం వాటా రూ.11,408.97 కోట్లు కాగా, రాష్ట్రం వాటా రూ.6,148.58 కోట్లు. ఇందులో రెవెన్యూ వ్యయం రూ.12,313.49, మూలధన వ్యయం రూ.5,244 కోట్లు.

### ఆర్థిక శాఖ ఏమంటోంది?

కాగ్ నివేదికపై రాష్ట్ర ఆర్థిక శాఖ వివరణ ఇచ్చింది. '2024-25లో రెవెన్యూ ఆదాయం 3.51 శాతం తగ్గిందని కాగ్ తన నివేదికలో వెల్లడించింది. అయితే రాష్ట్ర సొంత ఆదాయం 4.1 శాతం పెరిగింది. సొంత ఆదాయం, కేంద్ర పన్నుల వాటా కలిపి 2024-25లో రూ.10,000 కోట్లు పెరిగింది. పన్ను రేట్లు పెంచకుండానే ఖజానాకు ఆదాయం పెంచాం. 2023-24లో కేంద్రం నుంచి రాష్ట్రానికి విభజనకు సంబంధించి రూ.10,460 కోట్ల రెవెన్యూ లోటు గ్రాంటుతో పాటు, 15వ ఆర్థిక సంఘం సిఫారసు చేసిన లోటు గ్రాంటు రూ.2,691 కోట్లు కూడా రావడంతో ఆ ఏడాది ఆదాయం పెరిగింది. ప్రస్తుత ప్రభుత్వం వచ్చాక ఎలాంటి లోటు గ్రాంటుకూ అవకాశం లేదు. 2024-25లో మూలధన వ్యయం లోన్లు, అడ్వాన్సులతో కలిపి రూ.21,173 కోట్లు ఉంది. 2023-24లో రూ.29,481 కోట్ల వడ్డీ చెల్లించగా, 2024-25లో వడ్డీ చెల్లింపు రూ.32,967 కోట్లకు పెరిగింది. రెవెన్యూ వ్యయం పెరగడానికి ఇదే కారణం. వేస్ అండ్ మీన్స్ పద్ధతిలో అప్పులు వాడుకోవడం తప్పు కాదు. అది స్వల్పకాలిక నగదు నిర్వహణ కోసం ఆర్‌బీఐ అనుమతించిన ప్రామాణిక విధానం. వీటిపై వడ్డీరేట్లు మార్కెట్ కంటే తక్కువే' అని పేర్కొంది. అయితే అప్పులు తగ్గించుకోవడానికి, ఆర్థిక క్రమశిక్షణకు, రాబడి పెంచుకునేందుకు ఏమేం చర్యలు చేపట్టారో కనీస ప్రస్తావన కూడా చేయలేదు.



పచ్చని పందిరిలో, బంధుమిత్రుల మధ్య
ఒక్కటైన మీ జంట కలకాలం
సల్లంగా వర్ధిల్లాలి అని కోరుకుంటూ...

కిరణ్ & పుష్పలకు వివాహ శుభాకాంక్షలు.



శివాజీ, ప్రముఖ సినీ నటుడు

» తిరుమల కల్తీ నెయ్యి వ్యవహారంలో
» డెయిరీ నిపుణుడి పాపభీతి
» లడ్డూ ప్రసాదంలో కల్తీ నెయ్యి దందాకు
» దారులు వేసింది విజయభాస్కర్‌రెడ్డే
» 2017లో ఆయన్ను దూరం పెట్టిన టీటీడీ
» జగన్ రాగానే 2019లో అనూహ్యంగా తెరపైకి..
» భోలేబాబా ఓనర్ పామిల్ జైన్‌ను ఏపీకి...
» వైష్ణవి డెయిరీకి తీసుకెళ్లి 'నెయ్యి' డీల్
» 130 కోట్ల టీటీడీ కాంట్రాక్టుకు టెండరు
» చేసిన పాపం ఒప్పుకొన్న విజయభాస్కర్‌రెడ్డి
» లంచం సొమ్ములో రూ.34 లక్షల నగదు,
» గోల్డ్ కాయిన్ సిట్‌కు అప్పగింత
» అయినా కనికరించని హైకోర్టు
» ముందస్తు బెయిల్ ఇచ్చేందుకు నిరాకరణ



# ఈ పశ్చాత్తాపం నిజమేనా?

జగన్ హయాంలో తిరుమల శ్రీవేంకటేశ్వరుడి లడ్డూ ప్రసాదంలో కల్తీ నెయ్యి వాడకానికి.. రసాయన ద్రవం దందాకు దారులు వేసింది డెయిరీ నిపుణుడు విజయభాస్కర్‌రెడ్డేనని 'సిట్' నివేదికలు స్పష్టం చేస్తున్నాయి. ఎక్కడో ఉత్తరాఖండ్‌లో ఉన్న భోలేబాబా డెయిరీ యజమాని పామిల్ జైన్‌ను తిరుపతి సమీపంలోని వైష్ణవి డెయిరీకి తీసుకొచ్చింది.. ఆ సంస్థతో కల్తీ నెయ్యి సరఫరాకు ఒప్పందం కుదిర్చింది కూడా ఆయనే.. ఆ విషయం స్వయంగా ఆయనే సుప్రీంకోర్టు నియమించిన ప్రత్యేక దర్యాప్తు బృందం (సిట్) ముందు అంగీకరించారు. 'తప్పు చేశాను' అంటూ పశ్చాత్తాపం ప్రకటించారు. తాను లంచంగా తీసుకున్న సొమ్ములో మిగిలిన రూ.34 లక్షల నగదును, బంగారు నాణేన్ని స్వచ్ఛందంగా అప్పగించారు. కేసులో అప్రూవర్‌గా మారేందుకు కూడా సిద్ధపడ్డారు. అయితే ఈ పశ్చాత్తాపాన్ని నిజమని అంగీకరించడం ఎలా? హైదరాబాద్‌కు చెందిన విజయభాస్కర్‌రెడ్డి ఏపీలో ప్రాచుర్యం కలిగిన దొడ్ల డెయిరీకి తొలుత కన్సల్టెంట్‌గా పనిచేశారు. ఎలాగో టీటీడీకి చేరువై 2013 నుంచి 2017 వరకు నెయ్యి కొనుగోలు వ్యవహారాలో కీలక పాత్ర వహిస్తూ వచ్చారు. ఏమైందో ఏమో.. ఆ తర్వాత టీటీడీ ఆయన్ను దూరం పెట్టింది. 2019లో వైసీపీ ప్రభుత్వం రాగానే.. తిరిగి టీటీడీ నెయ్యి కొనుగోలు వ్యవహారాల్లో విజయభాస్కర్‌రెడ్డి తెరపైకి వచ్చారు.

### ముందు తిరస్కరించి..

2019 ఆగస్టులో ట్యాంకర్ల ద్వారా టీటీడీకి నెయ్యి సరఫరా చేసే టెండర్లలో ఉత్తరాఖండ్ రాష్ట్రం భగవాన్‌పూర్‌లోని భోలేబాబా డెయిరీ పాల్గొంది. ఆ క్రమంలో డెయిరీ ప్లాంట్ తనిఖీకి విజయభాస్కర్‌రెడ్డి వెళ్లారు. భోలేబాబా డెయిరీకి పాల సేకరణ సామర్థ్యం గానీ, నెయ్యి సరఫరా సామర్థ్యం గానీ లేవని గ్రహించి తిరస్కరించారు. అదే సమయంలో డెయిరీ యజమాని పామిల్‌జైన్‌తో కుమ్మక్కై ఓ సలహా ఇచ్చారు. ఏపీలోని డెయిరీలను ప్రోత్సహించడానికి టీటీడీ 2018 నుంచీ ఏపీ కేటగిరీ కింద ప్రత్యేకంగా టెండర్లు పిలుస్తోందని, ఆ కేటగిరీ కింద టెండర్లలో పాల్గొంటే నెయ్యి సరఫరా కాంట్రాక్టు దక్కించుకోవచ్చని సూచించారు. ఏపీలో తనకు వైష్ణవి డెయిరీ తెలుసుని, దానితో ఒప్పందం కుదిరిస్తానని చెప్పారు. ఆ డెయిరీని టేకప్ చేసి దాని ద్వారా టెండర్లు వేసి టీటీడీ నెయ్యి కాంట్రాక్టు సొంతం చేసుకోవాలని జైన్‌కు సూచించారు. 2019 అక్టోబరులో పామిల్ జైన్‌ను వెంటబెట్టుకుని తిరుపతి జిల్లా పెళ్లకూరు మండలం పునబాక వద్ద ఉన్న వైష్ణవి డెయిరీకి ఆయనే తీసుకెళ్లారు. వైష్ణవి డెయిరీ 2011లో ఏర్పాటైంది. దానికి నలుగురు యజమానులు. 2016 వరకూ బాగానే నడిచింది. తర్వాత ఆర్థిక సంక్షోభంలో కూరుకుపోయింది. విజయభాస్కర్‌రెడ్డి జైన్‌ను అక్కడకు తీసుకెళ్లేనాటికి వైష్ణవి రూ.7 కోట్ల అప్పుల్లో ఉంది. సిబ్బందికి జీతాలు కూడా ఇవ్వలేని దుస్థితి. నలుగురు యజమానుల్లో ముగ్గురు డెయిరీని నడపడం తమ వల్ల కాదంటూ నాలుగో వ్యక్తి రాజేశ్ చావడాకు అప్పగించి వెళ్లిపోయారు. ఆయన్ను పామిల్‌జైన్‌కు విజయభాస్కర్‌రెడ్డి పరిచయం చేశారు. డెయిరీ నిర్వహణ జైన్ చేపడతారని, కేవలం డాక్యుమెంట్లు ఇస్తే చాలని...వైష్ణవి పేరిట టీటీడీ టెండర్లలో పాల్గొంటారని చెప్పారు. ప్రతిగా కిలోకు రెండు శాతం చొప్పున రాజేశ్‌కు కమీషన్ ఇచ్చేలా అవగాహన కుదిర్చారు. నిజానికి వైష్ణవి డెయిరీకి కూడా టీటీడీ టెండర్లలో పాల్గొనే అర్హత లేదు. డెయిరీ డాక్యుమెంట్లు తీసుకున్న పామిల్ జైన్.. ఎక్కువ సామర్థ్యం చూపి నకిలీ పత్రాలు సృష్టించి టెండర్లలో పాల్గొన్నారు. ఏపీ కేటగిరీలో పిలిచిన పది టెండర్లనూ తానే దక్కించుకున్నారు. 2020 జనవరి నుంచి 24 వరకూ నిరంతరాయంగా టీటీడీకి 'నెయ్యి' సరఫరా చేశారు. భోలేబాబా డెయిరీ నుంచి కల్తీ నెయ్యిని 32 వేల కిలోల సామర్థ్యం కలిగిన ట్యాంకర్లలో వైష్ణవి డెయిరీకి తరలించారు. అంత భారీ ట్యాంకర్లను టీటీడీ తిరుమల ఘాట్ రోడ్డులోకి అనుమతించదు. 18 వేల కిలోల లోపు కెపాసిటీ ట్యాంకర్లను మాత్రమే అనుమతిస్తుంది. అందువల్ల ఆ ట్యాంకర్ నుంచి 'నెయ్యి'ని చిన్న ట్యాంకర్లలోకి మార్చి వాటిని తిరుమలకు పంపించారు. ఈ విధంగా విజయభాస్కర్‌రెడ్డి సహకారంతో టీటీడీకి ఏకంగా రూ.130 కోట్ల విలువైన 33 లక్షల కిలోల కల్తీ నెయ్యిని జైన్ సరఫరా చేయగలిగారు. సిట్ ఈ డెయిరీని తనిఖీ చేసే నాటికి వైష్ణవి డెయిరీలో కనీసం తూకం మెషీన్ కూడా లేకపోవడం కొసమెరుపు. వైష్ణవి డెయిరీ యజమాని రాజేశ్ చావడా కల్తీ నెయ్యి కేసులో ఏ20గా ఉన్నారు. ఆయన వృద్ధాప్యం కారణంగా కుమారుడు అపూర్వ వినయ్‌కాంత్ చావడా ఈ దందాలో కీలక పాత్ర పోషించారు. ఆయన ఈ కేసులో ఏ–5గా ఉన్నారు. కల్తీ నెయ్యి కేసులో సిట్ అరెస్టు చేసిన తొలి నలుగురిలో ఈయనా ఒకరు. వైష్ణవి డెయిరీ యాజమాన్యాన్ని పరిచయం చేసి ఒప్పందం కుదిర్చిన తీరులోనే పుణెలోని మాల్‌గంగా డెయిరీ యాజమాన్యాన్ని కూడా విజయభాస్కర్‌రెడ్డే జైన్‌కు పరిచయం చేశాడు. 2022లో దీని కోసమే ఆయన దక్షిణ భారత దేశంలోని డెయిరీల నుంచీ నెయ్యి కొనుగోలు చేయాలని టీటీడీకి సలహా ఇచ్చారు. ఈ మేరకు టీటీడీ 1,500 కిలోమీటర్ల పరిధిలోని డెయిరీల నుంచీ టెండర్లు పిలిచింది. ఆ క్రమంలోనే పామిల్ జైన్‌కు మాల్‌గంగా డెయిరీ యాజమాన్యంతో ఒప్పందం కుదిర్చారు. జైన్ తన కల్తీ నెయ్యి ట్యాంకర్లను మాల్ గంగా డెయిరీకి పంపితే.. అవే ట్యాంకర్లు కేవలం స్టిక్కర్లు మార్చుకుని, వే బిల్లులతో నేరుగా తిరుమల చేరుకున్నాయి. రెండేళ్ల వ్యవధిలో టీటీడీకి సుమారు రూ.80 కోట్ల విలువైన 16 లక్షల కిలోల కల్తీ నెయ్యి ఇక్కడి నుంచి సరఫరా అయింది. విజయభాస్కరెడ్డికి పామిల్ జైన్ నుంచి హవాలా మార్గంలో రూ.25 లక్షల చొప్పున మూడుసార్లుగా మొత్తం రూ.75 లక్షలు లంచంగా అందింది. ఆల్ఫా డెయిరీనుంచి 8 గ్రాముల గోల్డ్ కాయిన్ కూడా లంచం రూపంలో అందింది. సిట్ దర్యాప్తులో ఇవన్నీ బయటపడ్డాయి. తనను ప్రశ్నించినప్పుడు పశ్చాత్తాపం వ్యక్తం చేసిన విజయభాస్కర్‌రెడ్డి దైవద్రోహం చేశానని పశ్చాత్తాపానికి లోనయ్యారు. అప్రూవర్‌గా మారేందుకూ సిద్ధపడ్డారు. అయితే అనారోగ్యం కారణంగా ఆస్పత్రిలో చికిత్స పొందుతున్నందున ఆ ప్రక్రియ ముందుకు సాగలేదు. ఆ తర్వాత లంచంగా తీసుకున్న నగదు, గోల్డ్ కాయిన్‌లను డర్టీ మనీగా భావిస్తున్నానంటూ రూ.34 లక్షల నగదు, గోల్డ్ కాయిన్‌ను సిట్‌కు అప్పగించేశారు. వాటిని ఏసీబీ కోర్టుకు సిట్ స్వాధీనం చేసింది. అయితే విజయభాస్కర్‌రెడ్డి ముందస్తు బెయిల్ కోసం హైకోర్టును ఆశ్రయించారు. కోర్టు ఏ మాత్రం కనికరించలేదు. ముందస్తు బెయిల్ పిటిషన్‌ను కొట్టివేసింది.

### జగన్ బొంకులు..

ఈ పాపంలో విజయభాస్కరరెడ్డి పాత్ర సలహాదారు వరకే. తన




పీఏ చిన్నప్పన్నకు కమీషన్ ఇవ్వనందుకు అప్పటి టీటీడీ చైర్మన్ వైవీ సుబ్బారెడ్డి భోలేబాబా నెయ్యిని మైసూరు లేబొరేటరీకి పంపి టెస్ట్ చేయించారు. రసాయనాలు, వెజిటబుల్ ఆయిల్‌తో తయారు చేశారని.. జంతువుల కొవ్వు కూడా అందులో ఉందని ల్యాబ్ తేల్చింది. ఇది తెలిసినా.. కమీషన్లు ఇవ్వడానికి భోలేబాబా సిద్ధపడడంతో ఆ నివేదకను సుబ్బారెడ్డి తొక్కిపెట్టడమే గాకుండా.. కాంట్రాక్టు సైతం పొడిగించారు. దీనివెనుక జగన్ అండ్ కో సిఫారసులు కూడా ఉన్నాయని వెలుగులోకి వచ్చింది. అయితే పాపం చేసినా జగన్ ఇప్పటికీ బొంకుతూనే ఉన్నారు. చంద్రబాబు హయాంలోనే కల్తీ నెయ్యి సరఫరా అయిందని పచ్చి అబద్ధాలు ఆడుతున్నారు. ఈ వ్యవహారంలో ఎక్కడ తన పేరు బయటకు వస్తుందోననే భయంతో మరో మాజీ చైర్మన్ భూమన కరుణాకర్‌రెడ్డి ప్రతి రోజూ విషం చిమ్ముతూనే ఉన్నారు.



సిలికానాంధ్ర

# మనబడి

ACCREDITED

(అమెరికా మరియు కెనడాలో ACS-WASC గుర్తింపు పొందిన ఏకైక తెలుగు విద్యాలయం)

18+ సంవత్సరాలు

40+ రాష్ట్రాలు

10+ దేశాలు

తెలుగు చదవడం, వ్రాయడం మాట్లాడడం నేర్చుకోండి

100,000+ విద్యార్థులు

2000+ భాషా సేవకులు

300+ మనబడి కేంద్రాలు

## తరగతుల నమోదు ప్రారంభమైనది

| | |
|---|---|
| బాలబడి* | ప్రమోదం |
| ప్రవేశం | ప్రభాసం |
| ప్రసూనం | ప్రబోధం |
| ప్రకాశం | |

* BALABADI admissions are open throughout the year

## క్రొత్త విద్యార్థులు

- 4 - 6 సంII బాలబడి - 1
- 6 సంII బాలబడి - 2 లేదా ప్రవేశం(తల్లిదండ్రుల ఇష్టం)
- 7+ సంII ప్రవేశం

## గుర్తింపు

- పొట్టి శ్రీరాములు తెలుగు విశ్వవిద్యాలయం గుర్తింపు
- అమెరికాలోని వివిధ స్కూల్ డిస్ట్రిక్ట్‌లలో ప్రపంచభాషగా (World Language Credit) గుర్తింపు
- ప్రఖ్యాత WASC సంస్థచే గుర్తింపు

## కార్యక్రమాలు

పిల్లల పండుగ, తెలుగు మాట్లాట, బాలానందం, పలుకుబడి, తెలుగుకుపరుగు, పద్యనాటకం బాలమిత్ర, బాలచంద్రిక

మనబడి కేంద్రాలు మీ ఇంటి నుండి 5 మైళ్ళ లోపు

సృజనాత్మక పాఠాలతో సరిక్రొత్త పుస్తకాలు!

సెప్టెంబర్ 6 నుండి తరగతులు ప్రారంభం

**బాలరంజని**
తెలుగు సాధన కోసం - కథలు, పాటలు, ఆటలతో ఉచితంగా ఆప్!

**మనబడిలో చేర్పిద్దాం - తెలుగు భాష నేర్పిద్దాం**

*For more details and to register:*
manabadi.siliconandhra.org
info@manabadi.siliconandhra.org
1-844-626-BADI (2234)

*Follow us on :*

# పిచ్చి కాదు.. ఉన్మాదం!



- » జగన్ 'మావిగన్' ప్రేలాపనపై జనాగ్రహం
- » విస్తుపోతున్న వైసీపీ నేతలు
- » అమరావతిపై ఎందుకింత పగ?
- » పార్లమెంటు, రాష్ట్రపతి ఆమోదంతో
- » గెజిట్ నోటిఫికేషన్ కూడా విడుదల
- » అయినా తానొచ్చాక మార్చేస్తాడట!
- » సమర్థించడానికి వైసీపీ శ్రేణులు ససేమిరా
- » అధినేత తీరుపై తొలిసారి నిరసన గళం
- » బిత్తరపోయిన జగన్ అండ్ కో

రాత్రి పూట మాత్రలు వేసుకోవడం మరచిపోతే... జగన్ బయటికొచ్చి తత్తరపడుతూ మాట్లాడేస్తుంటారని.. ఆయనేం మాట్లాడతారో ఆయనకే అర్థం కాదని వైసీపీ నేతలు ఆయన వెనుకే చెవులు కొరుక్కుంటుంటారు. రాజధాని అమరావతిని, రాష్ట్రాభివృద్ధిని అడుగడుగునా అడ్డుకోవడానికి, విషం చిమ్మడానికి ఆయన చేస్తున్న ప్రయత్నాలను చూసి జనం నిన్నమొన్నటిదాకా పిచ్చితనంగా భావించారు. అయితే అది బాగా ముదిరి ఉన్మాద స్థితికి చేరిందని తాజా పరిణామాలు రుజువు చేస్తున్నాయని అంటున్నారు. రాజధానిగా అమరావతే ఉంటుందని ప్రజలను నమ్మించి.. అధికారంలోకి వచ్చాక మూడు ముక్కలాటతో వంచించారు. అమరావతికి అనుకూలంగా తీర్పు వెలువరించిన హైకోర్టు న్యాయమూర్తులపై సోషల్ మీడియాలో ఆయన సైన్యం అసభ్య పోస్టులు, అనుచిత వ్యాఖ్యలు చేయించిన ఆయన... చివరకు నాటి సుప్రీంకోర్టు న్యాయమూర్తి ఎన్వీ రమణనూ వదల్లేదు. ఆయనకు ప్రధాన న్యాయమూర్తి పదవి దక్కకుండా అడ్డుకోవడానికి ఆయన చేయని ప్రయత్నమే లేదు. సీనియర్ న్యాయవాదులను కొనేసి.. కొందరు న్యాయమూర్తులను ప్రలోభాలతో ఆకట్టుకునేందుకు చిత్రవిచిత్ర విన్యాసాలు చేశారు. తనకు అనుకూలంగా తీర్పులివ్వని న్యాయమూర్తులను సొంత మీడియాలో తప్పుడు కథనాలతో టార్గెట్ చేశారు. తన వికృత, క్రూర పాలనకు ఓటుతో చరమగీతం పాడిన ప్రజలపైనా ఆయన కత్తిగట్టారు. తనను కాదని చంద్రబాబుకు ఓటేసినందుకు వారిపై కక్ష తీర్చుకుంటూనే ఉన్నారు. వారి నోటికాడ ముద్ద లాక్కునేదాకా నిద్రపోయేలా లేరు. అందుకే సోషల్ మీడియాలోనే కాదు.. బహిరంగ సభల్లో కూడా కూటమి ప్రభుత్వ పాలనపై విషం కక్కుతున్నారు. ఎవరికీ రాని ఆలోచనలు చేస్తూ నవ్వులపాలవుతున్నారు. రాష్ట్ర విభజన జరిగి పదేళ్లయిపోయింది. రాష్ట్ర విభజన చట్టం ప్రకారం.. హైదరాబాద్ మొదటి పదేళ్లు ఉమ్మడి రాజధానిగా కొనసాగింది. ఆ తర్వాత తెలంగాణకు మాత్రమే రాజధానిగా ఉంది. ఆంధ్రప్రదేశ్ కొత్త రాజధానిగా అమరావతిని ఎంపిక చేసుకుంది. 2014లోనే దానికి నాటి ప్రతిపక్ష నేతగా ఉన్న జగన్ సభసాక్షిగా మద్దతు ప్రకటించారు. అయితే రాజధానికి ఎవరూ భూములివ్వొద్దని రైతులపై ఒత్తిడి తెచ్చారు. కానీ 29 వేల మంది రైతులు తన మాట వినకుండా 33 వేల ఎకరాలు స్వచ్ఛందంగా భూసమీకరణ కింద రాజధానికి భూములిచ్చారు. దీంతో ఇన్‌సైడర్ ట్రేడింగ్ జరిగిందని.. చంద్రబాబు, ఆయన సహచరులు ముందుగానే అమరావతి ప్రాంతంలో భూములు కొనేసి.. అందునా దళితులకిచ్చిన అసైన్డ్ భూములు సైతం లాగేసుకుందని తప్పుడు ప్రచారం సాగించారు. వాటిని చంద్రబాబు అండ్ కో తిప్పికొట్టలేకపోయింది. ఫలితంగానే 2019లో ఒక్క చాన్స్ పేరుతో జగన్ అధికారంలోకి వచ్చారు. రాగానే అమరావతి నిర్మాణాన్ని ఆపేశారు. పోలవరం ప్రాజెక్టు పనులను ఆపేశారు. ఆకస్మికంగా మూడు రాజధానులను తెరపైకి తెచ్చారు. అప్పుడు గాని జనానికి తెలిసిరాలేదు. ఆ తర్వాత రాజధాని రైతులు, మహిళలను ఆయన ఏ విధంగా రాచిరంపాన పెట్టారో.. ఎన్ని తప్పుడు కేసులు బనాయించారో.. ఎస్సీలపైనే ఎస్సీ ఎస్టీ అట్రాసిటీ చట్టం కింద ఎన్ని కేసులు పెట్టారో.. రాష్ట్రం మొత్తం చూసింది. అక్రమ కేసులు, దాడులు, దౌర్జన్యాలు, అరెస్టులతో రాష్ట్రం అట్టుడికిపోయింది. దీంతో జనం కర్రుకాల్చి వాతపెట్టారు. 2024 ఎన్నికల్లో కనీసం ప్రతిపక్ష నేత హోదా కూడా ఇవ్వకుండా వైసీపీని 11 సీట్లకు పరిమితం చేశారు. అయినా ఆయన తన దుర్మార్గాలు కొనసాగిస్తున్నారు. రాజధాని అమరావతిని యథాప్రకారం టార్గెట్ చేశారు. రుణాలకు కేంద్రం హామీ ఉందన్న విషయం తెలిసీ.. ప్రధాని మోదీ, కేంద్ర హోం మంత్రి అమిత్‌షా తనకు అండగా ఉన్నారన్న ధైర్యంతో.. అమరావతిలో అవినీతి జరుగుతోందంటూ ప్రపంచబ్యాంకు, ఏడీబీలకు తన అనుచరగణంతో ఈమెయిల్స్ పంపుతూనే ఉన్నారు. రాష్ట్ర యువతకు ఉపాధి కల్పించే ప్రాజెక్టు ఏదైనా రాష్ట్రానికి వస్తే.. కళ్లలో నిప్పులు పోసుకుంటున్నారు. అధికారంలో ఉన్నప్పుడు రాష్ట్రం నుంచి పరిశ్రమలన్నిటినీ తరిమేసి.. ఉన్న కంపెనీలను స్వాధీనం చేసుకున్న ఆయన.. గూగుల్ డేటా సెంటర్‌ను తెచ్చింది తానేనంటారు. ఆర్సెలార్ మిట్టల్ ఉక్కు ఫ్యాక్టరీనీ తానే తెచ్చానంటారు. కియ ఫ్యాక్టరీ కూడా తన తండ్రి వల్లే వచ్చిందంటారు. ఓపక్క చంద్రబాబు తీరుతో పరిశ్రమలు రావడం లేదంటారు.. తీరా వస్తే తన వల్లేనంటారు. ఆయనది పిచ్చో వెర్రో అర్థం కాకుండా ఉంది.



## ఎగ్జిక్యూటివ్ క్యాపిటల్ కాదు.. మావిగన్

రాష్ట్రానికి మంచి జరిగితే జగన్ తట్టుకోలేకపోతున్నారు. నవ్యాంధ్ర రాజధాని అమరావతేనని నిర్ధారిస్తూ మోదీ ప్రభుత్వం పార్లమెంటులో బిల్లు తీసుకొస్తే.. ఉభయసభల నుంచీ వైసీపీ ఎంపీలు వాకౌట్ చేసి దేశవ్యాప్తంగా నవ్వులపాలయ్యారు. మీడియా ప్రశ్నలకు జవాబులు చెప్పలేక పారిపోయారు. ఇదే సమయంలో జగన్ మీడియా ముందుకొచ్చారు. ఓపక్క పార్లమెంటులో చర్చ జరుగుతుంటే... తన నీలి, కూలి మీడియా ప్రతినిధులను ముందేసుకుని అమరావతిపై అక్కసు వెళ్లగక్కారు. తన మూడు ముక్కలాటను అటకెక్కించారు. కొత్త రాజధానిని తెరపైకి తెచ్చారు. విశాఖలో ఎగ్జిక్యూటివ్ క్యాపిటల్ నచ్చకపోతే.. ప్లాన్ బీ కింద మచిలీపట్నం–విజయవాడ–గుంటూరు నగరాలను రాజధానిగా అభివృద్ధి చేయొచ్చన్నారు. మచిలీపట్నం నుంచి విజయవాడకు 70 కిలోమీటర్లని, విజయవాడ నుంచి గుంటూరుకు 40 కిలోమీటర్ల దూరం ఉంటుందని.. 110 కిలోమీటర్ల హైవే ప్రాంతం పరిధిలో 110 ఎకరాల్లోనే రాజధాని నగరాన్ని భేషుగ్గా ఏర్పాటు చేయొచ్చట! ఆంగ్ల అక్షరాల్లో మచిలీపట్నంలోని 'ఎంఏ (మా)', విజయవాడలోని 'వీఐ', గుంటూరులోని జీయూఎన్(గన్) తీసుకుని 'మావిగన్' కింద డెవలప్ చేయొచ్చని సలహా ఇచ్చారు. ఆ పేరుతో జగన్ గుర్తొస్తాడనుకుంటే వేరే పేరు పెట్టుకోవాలని కూడా సూచించారు. జాతీయ రహదారులు, మచిలీపట్నం ఓడరేవు కలిగిన ఈ మావిగన్ గ్రోత్ ఇంజన్‌గా మారుతుందన్నారు. అమరావతి నిర్మాణం మాత్రం ఆచరణ సాధ్యం కాదన్నారు. భవిష్యత్‌లో తమ ప్రభుత్వం వచ్చాక అసెంబ్లీలో చట్టసవరణ చేసి రాజధానిని మార్చేస్తానని ప్రకటించారు. రూ.10 లక్షల కోట్లు ఖర్చు చేసినా ఎప్పటికి పూర్తవుతుందో చెప్పలేని రాజధాని అమరావతితో రాష్ట్రానికి సంక్షోభమని చెప్పారు. కేవలం రోడ్లు, డ్రైనేజీ, నీటి సరఫరా, విద్యుత్ వంటి మౌలిక సదుపాయాల కల్పనకే రూ.2 లక్షల కోట్లు ఖర్చుచేయాలని.. అలా చేస్తే రాష్ట్రంలో సంక్షేమం, పరిపాలన స్తంభించిపోతాయని చెప్పారు. అమరావతికి తానేనాడూ వ్యతిరేకం కాదని.. అందుకే శాసన రాజధానిగా ఏర్పాటు చేశామన్నారు.

## రాజ్యాంగంలో రాజధాని మాటే లేదట!

తన ఐదేళ్లపాలనలో భారత రాజ్యాంగాన్ని అటకెక్కించి.. తన తాత రాజారెడ్డి రాజ్యాంగాన్ని అమలు చేసిన జగన్..రాజ్యాంగంలో దేశ రాజధానిపై నిర్వచనం ఉందే తప్ప.. రాష్ట్రాల రాజధాని ప్రస్తావన ఎక్కడా లేదని తేల్చేశారు. ఆయన దృష్టిలో మోదీ, అమిత్‌షా, చంద్రబాబు, దేశంలోని అన్ని పార్టీల నేతలూ అజ్ఞానులు. తానొక్కడే రాజ్యాంగకోవిదుడు. ఓపక్క పార్లమెంటులో అమరావతి బిల్లుపై చర్చ జరుగుతుంటే..రాష్ట్ర రాజధాని ఏర్పాటుతో కేంద్రానికి ఎలాంటి సంబంధమూ లేదు పొమ్మన్నారు. జార్ఖండ్, ఛత్తీస్‌గఢ్ రాజఽధానుల ఏర్పాటులో కేంద్రం జోక్యం చేసుకోలేదన్నారు. ఆ రాష్ట్రాలకే రాజధాని ఎంపికపై పూర్తి స్వేచ్ఛ ఇచ్చిందని చెప్పారు. రాజధానిగా అమరావతికి చట్టబద్ధత కల్పిస్తూ పార్లమెంటులో చేసిన చట్ట సవరణ చెల్లుబాటు కాదని చెప్పారు. భవిష్యత్‌లో రాష్ట్రంలో ఏర్పడే ప్రభుత్వం.. రాజధానిని అమరావతి నుంచి మారుస్తూ చట్టసవరణ చేయవచ్చని తెలిపారు. భవిష్యత్‌లో అమరావతిని మార్చకుండా చట్టం తెస్తున్నామని చంద్రబాబు అంటున్నాడని.. వీళ్లు చట్టసవరణ చేయగా లేనిది.. భవిష్యత్‌లో తాము అసెంబ్లీలో చట్టసవరణ చేయలేమా అని జగన్ ప్రశ్నించారు. రాజధాని నగరంలో చంద్రబాబు చేస్తున్న కుంభకోణాలు, అవినీతి వ్యవహారాలు బయటకు వస్తుండడంతో ప్రజల దృష్టిని మరల్చడానికే.. అమరావతికి చట్టబద్ధత పేరిట 'డైవర్షన్' పాలిటిక్స్‌కు తెరతీశారని ఆరోపించారు. ఈ కుట్రలో భాగంగానే శాసనమండలిని పిలవకుండా అసెంబ్లీని సమావేశపరచి అమరావతిపై తీర్మానం చేసి కేంద్రానికి పంపారన్నారు. తన ప్రభుత్వం వచ్చాక

అమరావతిలో చంద్రబాబు స్కాంలపై దర్యాప్తునకు ఆదేశిస్తామని.. దేవుడి దయతో ఆధారాలతో ఆయన అవినీతి బాగోతాన్ని బయటపెట్టి శిక్షిస్తామని చెప్పారు. 2014 లెక్కల ప్రకారమే అమరావతిలో భవన నిర్మాణ వ్యయాలను మినహాయించి మౌలిక సదుపాయాల కల్పనకు రూ.2లక్షల కోట్లు ఖర్చయితే.. భవిష్యత్‌లో అది పది లక్షల కోట్లకు ఎగబాకే అవకాశం ఉందన్నారు.

### చంద్రబాబుకు చుక్కలే!

2024 ఎన్నికల ఫలితాలు వచ్చిన మరుక్షణం నుంచే జగన్ మళ్లీ సీఎం అవుతానంటూ కౌంట్‌డౌన్ మొదలుపెట్టారు. కళ్లు మూసుకుని తెరిచేటప్పటికి ఆరు నెలలైపోయింది.. ఏడాది ముగిసింది.. రెండేళ్లు గడచిపోయాయి.. ఇంకా మూడేళ్లే మిగిలింది.. మళ్లీ కళ్లుమూసుకుని తెరిస్తే ఇది కూడా పూర్తయి వైసీపీ ప్రభుత్వం వచ్చేస్తుందని నిత్యం జోస్యం చెప్పుకొంటున్నారు. 'చంద్రబాబు పాలనలో సగం ముగిసింది. వచ్చే ఏడాది పాదయాత్ర మొదలుపెడతా. అప్పుడు ప్రతి రోజూ వైసీపీ కార్యకర్తలు చంద్రబాబుకు సినిమా చూపిస్తారు. చుక్కలు చూపిస్తారు' అని హెచ్చరించారు. ఎన్నికలు ఎప్పుడు వచ్చినా ప్రజలు కూటమిని ఫుట్‌బాల్ తన్నినట్లుగా తంతారని, సింగిల్ డిజిట్ కూడా ఇవ్వరని చెప్పారు. అమరావతి రాజధాని అంటే 25 ఏళ్లయినా నిర్మించడం సాధ్యం కాదన్నారు. చంద్రబాబు రాష్ట్రానికి రాజధాని లేకుండా చేస్తున్నారని ఆరోపించారు. ప్లాన్-ఏ కింద మూడు రాజధానుల విధానం సూచించానని.. విశాఖలో ఎగ్జిక్యూటివ్ రాజధాని, కర్నూలులో న్యాయ రాజధాని, అమరావతిలో లెజిస్లేటివ్ రాజధానిగా చెప్పానని అన్నారు. 'జగన్ చెప్పాడని మూడు రాజధానులను వ్యతిరేకిస్తుంటే.. ప్లాన్-బీ కింద మచిలీపట్నం-మా, విజయవాడ-వి, గుంటూరు-గన్ కలిపి 'మావిగన్'ను రాజధాని ప్రాంతంగా ప్రకటించాలని చిలక్కి చెప్పినట్లుగా చెప్పా. అయితే... నేను చెప్పానన్న కారణంతో చంద్రబాబు తల అడ్డంగా ఊపుతున్నాడు'' అని పేర్కొన్నారు. అసలాయన మావిగన్ గురించి బయటి ప్రపంచానికి ఎప్పుడు చెప్పారు.. ఆ ఆలోచన ఆయనకుందని ఎవరికి తెలుసు (సజ్జల అండ్ కోకు గాక)..? రాష్ట్రానికి రాజధాని ఖరారైతే ఆనందించాల్సి పోయి విషం కక్కడమేంటని వైసీపీ నేతలే ఈసడించుకోవడం మొదలుపెట్టారు. సజ్జల ఉమ్మడి కృష్ణా, గుంటూరు జిల్లాల వైసీపీ నేతలతో సమావేశమై.. మావిగన్‌పై ప్రచారం చేయాలని ఆదేశించారు. వారంతా ఆయనపై విరుచుకుపడ్డారు. అధికారంలో ఉన్నన్నాళ్లూ ఇలాంటి చెత్త పనులే చేసి ప్రజల్లో పలుచనయ్యామని.. వారి వద్దకు వెళ్లలేకపోతున్నామని.. ఇప్పుడు ఈ రెండు జిల్లాల మధ్య రాజధాని ఏర్పాటును కేంద్రం కూడా సంపూర్ణంగా మద్దతిచ్చాక కూడా.. దానిని వ్యతిరేకిస్తే తమ ముఖం మీద ఊస్తారని చెప్పారు. పైగా ఈ చచ్చు సలహా మీరిచ్చిందేనని మండిపడ్డారు. వైసీపీ నేతల తిరుగుబాటుతో సజ్జల తోకముడిచారు. తర్వాత జగన్‌కు విషయం చెప్పారు. దాంతో ఆయన తన నమ్మిన బంటు అంబటి రాంబాబును తెరపైకి తెచ్చారు. ఆయనతో చంద్రబాబును, పవన్ కల్యాణ్‌ను, లోకేశ్‌ను బండబూతులు తిట్టించారు. పోలీసులు మెడపట్టి జైల్లో నెట్టారు.

### తాడేపల్లి ప్యాలెస్ ఒక్కటే మావిగన్!

తన మావిగన్ ప్రతిపాదనను జనం లెక్కచేయకపోవడం జగన్‌కు నచ్చలేదు. అందుకే 'మావిగన్' నినాదంతో తానుండే తాడేపల్లి ప్రాంతంలో పలు పోస్టర్లు, ఫ్లెక్సీలు పెట్టించారు. అధికారులు రంగంలోకి దిగకముందే ప్రజలు ఆగ్రహంతో స్వయంగా వాటిని తొలగించారు. ప్రస్తుతం తాడేపల్లిలోని జగన్ ప్యాలెస్ వద్ద మాత్రమే అలాంటి పోస్టర్ ఒకటి మిగిలి ఉంది. బెంగళూరు నుంచి తాడేపల్లి ప్యాలెస్‌కు వచ్చినప్పుడల్లా.. ఆ ఫ్లెక్సీ చూసుకుని జగన్ మురిసిపోతున్నారు. గతంలో తాను సీఎంగా ఉన్నప్పుడు.. అమరావతినే ఏకైక రాజధానిగా ప్రకటించాలని కోరుతూ రాజధాని ప్రాంత రైతులు, మహిళలు ఉద్యమిస్తున్నప్పుడు.. వారికి పోటీగా మూడు రాజధానులకు మద్దతుగా మాజీ ఎంపీ నందిగం సురేశ్ అనుచరులతో ప్రత్యేక శిబిరం ఏర్పాటు పెట్టించి.. అక్కడ జనం ఎవరూ లేకున్నా జగన్ దాని చుట్టూ పోలీసులను మోహరించిన విషయం తెలిసిందే. ఎన్నికల ఫలితాలు వచ్చిన రోజే ఆ శిబిరం ఖాళీ అయింది.

---

# రాష్ట్రంపై అదే కక్ష!

» రాష్ట్రానికి పెట్టుబడులు రాకుండా అడ్డుకునేందుకు జగన్ కుట్ర
» చంద్రబాబుపై దుష్ప్రచారం చేస్తూ కంపెనీలకు ఈ-మెయిల్స్
» భూకేటాయింపులు, ప్రోత్సాహకాలకు వ్యతిరేకంగా కేసులు
» గట్టిగా గడ్డిపెట్టిన హైకోర్టు
» ఇన్సెంటివ్స్ ఇవ్వకుంటే పెట్టుబడులు పెట్టేందుకు ఎవరొస్తారు?
» పోటీ ప్రపంచంలో మార్కెట్ ధరకు భూములిస్తామంటే కంపెనీలు వస్తాయా?
» పిటిషన్ వేసిన వైసీపీ ఎంపీని నిలదీసిన న్యాయస్థానం



నవ్యాంధ్రలో అభివృద్ధి జరగకూడదని కోరుకునేవారిలో ప్రథముడు వైసీపీ అధినేత జగన్. అభివృద్ధి చెందితే తనకెవరూ ఓటువేయరని ఆయన భయం. అందుకే తాను సీఎంగా ఉన్న ఐదేళ్లలో రాష్ట్రాన్ని సర్వనాశనం దిశగా నడిపించారు. కొత్త పరిశ్రమలను తీసుకురాకపోగా.. ఉన్న పరిశ్రమలను స్వాహా చేయాలని చూశారు. వాటాలు రాయించుకున్నారు. ఇవ్వని వారిని తరిమేశారు. విశాఖను ఎగ్జిక్యూటివ్ క్యాపిటల్ చేస్తానని చెప్పి.. విశాఖ చుట్టుపక్కల పులివెందుల బ్యాచ్‌ను రంగంలోకి దించి ప్రభుత్వ, ప్రైవేటు భూములను బొక్కేశారు. యువతకు ఉద్యోగాలిస్తే తన మాటవినరని భావించారు. వారిని గంజాయి, డ్రగ్స్‌కు బానిసలను చేయాలని చూశారు. ఆయన ఉద్దేశాన్ని పసిగట్టే యువత 2024 ఎన్నికల్లో కర్రుగాల్చి వాత పెట్టింది. చంద్రబాబు-నరేంద్ర మోదీ-పవన్ కల్యాణ్‌ను విశ్వసించి టీడీపీ-బీజేపీ-జనసేన కూటమికి భారీగా ఓట్లేసింది. ఈ నమ్మకాన్ని నిలబెట్టుకోవడానికి గద్దెనెక్కిన మొదటి రోజు నుంచే పరిశ్రమల ఏర్పాటు ద్వారా యువతకు 20 లక్షల ఉద్యోగాల కల్పనకు సీఎం చంద్రబాబు నడుం బిగించారు. ఉపాధి కల్పించే పరిశ్రమలకు ప్రోత్సాహకాలను ప్రకటించారు. ముందుగానే కంపెనీలకు చెల్లించేస్తున్నారు. పరిశ్రమలను తెచ్చే బాధ్యతను ఐటీ మంత్రి లోకేశ్ తన భుజాలపై వేసుకున్నారు. గూగుల్ డేటా సెంటర్, కాగ్నిజెంట్, టీసీఎస్‌ను విశాఖ తీసుకొచ్చారు. ఆర్సెలార్ మిట్టల్‌ను సైతం స్టీల్‌ప్లాంట్ ఏర్పాటుకు ఒప్పించారు. పరిశ్రమలకు ఇటీవలే శంకుస్థాపనలు కూడా జరిగిపోయాయి. ఇవన్నీ చూసి జగన్‌కు కన్నుకుట్టింది. రెండోసారి అధికారంలోకి రాకుండా తనను ఘోరంగా ఓడించినందుకు రాష్ట్ర ప్రజలపై కక్షగట్టారు. అందుకే పరిశ్రమలు, ప్రాజెక్టులు రాకుండా అడ్డుకునేందుకు విశ్వప్రయత్నాలు చేస్తున్నారు. చంద్రబాబుపై దుష్ప్రచారం, తప్పుడు ఆరోపణలు చేస్తూ.. రాష్ట్రానికి రావలనుకుంటున్న ప్రతి కంపెనీకి, ప్రపంచబ్యాంకుకు, ఇతర ఆర్థిక సంస్థలకు నిత్యం తన తాబేదార్ల ద్వారా ఈ-మెయిల్స్ పంపుతున్నారు. అయినా లాభం లేకపోవడంతో వైసీపీ నేతలు, ఎంపీల ద్వారా హైకోర్టులో తెగ పిటిషన్లు వేయిస్తున్నారు. భూకేటాయింపులు, ప్రోత్సాహకాలను తప్పుబడుతూ వాదనలు వినిపిస్తున్నారు. అయితే హైకోర్టు దీనిని తీవ్రంగా తప్పుబట్టింది.



### పాలసీలను విస్తృత కోణంలో చూడాలి..

రాష్ట్రంలో పరిశ్రమల ఏర్పాటు, ఐటీ రంగాన్ని ప్రోత్సహించేందుకు రాష్ట్ర ప్రభుత్వం తీసుకొచ్చిన పాలసీలను విస్తృత కోణంలో చూడాలని హైకోర్టు హితవు పలికింది. ప్రపంచ దేశాలు, పక్క రాష్ట్రాలతో పోటీని తట్టుకుని పెట్టుబడులు రాబట్టాలంటే... ప్రోత్సాహకాలు ఇవ్వకుండా ఎవరు ముందుకొస్తారని పిటిషన్ వేసిన వైసీపీ తిరుపతి ఎంపీ గురుమూర్తిని సూటిగా ప్రశ్నించింది. ఈ పోటీ ప్రపంచంలో మార్కెట్ ధరకు భూములు ఇస్తామంటే కంపెనీలు దండం పెట్టి అనుకూల ప్రాంతాలకు వెళ్తాయని స్పష్టం చేసింది. .పక్క రాష్ట్రాలతో పోటీపడి రాష్ట్రం అభివృద్ధి చెందాలంటే పెద్ద ఎత్తున పెట్టుబడులు, పారిశ్రామికీకరణ జరగాలి. ఐటీ రంగంలో ప్రపంచ వ్యాప్తంగా ఎక్కువశాతం తెలుగువారే ఉన్నారు. వారు దేశంలో అనేక రాష్ట్రాల్లో స్థిరపడ్డారు. ఈ నేపథ్యంలోనే విభజిత ఆంధ్రప్రదేశ్‌ను ఐటీ హబ్‌గా తీర్చిదిద్దేందుకు ఐటీ, భూకేటాయింపు పాలసీలను ప్రభుత్వం రూపొందించి ఉండవచ్చు. ప్రభుత్వ పాలసీలో భూకేటాయింపు అనేది ఒక అంశం మాత్రమే. దాని వల్ల కలిగే విస్తృత ప్రయోజనాలు భవిష్యత్‌లో అనుభవంలోకి వస్తాయి. అభివృద్ధి కోసం ప్రభుత్వం చేసే ప్రయత్నాలను అడ్డుకోవడానికి మేం ఇక్కడ లేం' అని తేల్చిచెప్పింది. కంపెనీలకు ఇచ్చే ప్రోత్సాహాల్లో వ్యత్యాసాలు ఉంటాయని.. వాటిని ఆధారంగా చేసుకుని మొత్తం అభివృద్ధినే అడ్డుకోవడం సరికాదని స్పష్టం చేసింది. ప్రభుత్వ పాలసీతో ఐటీ ఎకోసిస్టం అభివృద్ధి చెందితే తదుపరి 200 సంవత్సరాలపాటు ఆ ప్రయోజనాలు లభిస్తాయని గుర్తుచేసింది. వేలం ద్వారా కంపెనీలకు భూములు కేటాయిస్తే ప్రభుత్వం ఆశించిన ఫలితాలు రాకపోవచ్చని తెలిపింది. ప్రభుత్వ పాలసీ కారణంగా తాము పెట్టుబడి పెట్టలేకపోయామని ఏ ఒక్క కంపెనీ కోర్టును ఆశ్రయించలేదని ప్రస్తావించింది. ప్రభుత్వ విధానపరమైన నిర్ణయాల్లో కోర్టులు సహజంగా జోక్యం చేసుకోవని తెలిపింది. అంతేగాక భూకేటాయింపు పాలసీ, వివిధ సంస్థలకు భూకేటాయింపులను సవాల్ చేస్తూ అనేక ప్రజాహిత వ్యాజ్యాలు దాఖలవుతున్నాయని.. ప్రచారం కోసమో, మరే ఇతర కారణాలతోనో ఒకే అంశంపై ఒకటి తర్వాత మరొకటి వేస్తూనే ఉన్నారని, దీంతో విచారణ ముందుకెళ్లడం లేదని వ్యాఖ్యానించింది.

### ఆయన మారరంతే..!

కోర్టు వ్యాఖ్యల తర్వాతైనా జగన్‌లో మార్పు లేదు. రియల్ ఎస్టేట్ సంస్థలకు అప్పనంగా భూములిస్తున్నారని ఆరోపణలు చేస్తూనే ఉన్నారు. చంద్రబాబు, లోకేశ్ శ్రమను తక్కువచేసి చూపడానికి విశ్వప్రయత్నం చేస్తున్నారు. పెట్టుబడులు పెడుతున్న కంపెనీలపైనా విషప్రచారం చేస్తున్నారు. తాను తక్కువ భూములిచ్చి ఎన్నో పరిశ్రమలు తెచ్చానని.. లక్షల మందికి ఉద్యోగాలు ఇప్పించానని పచ్చిగా బొంకుతున్నారు. మరి ఆ కంపెనీలు ఎక్కడున్నాయని అడిగితే సమాధానమివ్వరు. ఆయన క్యాబినెట్‌లో ఐటీ మంత్రిగా పనిచేసిన 'గుడ్డు' మంత్రి గుడివాడ అమర్నాథ్ కూడా నీళ్లు నములుతారు. జగన్ జమానాలో విశాఖలో పెట్టుబడుల సదస్సు పెట్టి దానిని నిర్వహించిన తీరును జనం మరిచారని వారు భ్రమల్లో ఉన్నారు. వైసీపీ శ్రేణులకు, తన మీడియా సిబ్బందికి పారిశ్రామికవేత్తలుగా డ్రస్‌లు వేసి.. ఆడిన నాటకం సాక్షి టీవీలోనే ప్రసారమై పరువుపోగొట్టుకున్నారు. చిన్నచిన్న పచ్చళ్ల కంపెనీలతో ప్రభుత్వం ఎంవోయూలు కుదుర్చుకోవడం ఎక్కడైనా.. ఎప్పుడైనా చూశామా? పోనీ ఆ పచ్చళ్ల ఫ్యాక్టరీలు వచ్చాయా అంటే.. ఒప్పందాలు చేసుకున్న వారికే తెలియాలి. అదానీతో ఏనాడో ఏపీలో ఒప్పందాలు చేసుకుని... మళ్లీ దావోస్ వెళ్లినప్పుడు అక్కడ ఎంవోయూ చేసుకున్నట్లుగా జగన్ ఆడిన నాటకం సైతం రక్తికట్టలేదు. ఇలాంటి చరిత్ర పెట్టుకుని తానేదో ఉద్ధరించినట్లుగా చెప్పుకోవడానికి ఆయన పడుతున్న తాపత్రయం అంతా ఇంతా కాదు.

# తాడేపల్లి బ్యాచ్‌కు 'ఈడీ' ఉచ్చు!!








- » లిక్కర్ స్కాంలో ఎన్‌ఫోర్స్‌మెంట్ డైరెక్టరేట్ రంగప్రవేశం
- » రూ.3,500 కోట్ల దోపిడీలో ప్రస్తుతానికి 1,048 కోట్ల 'గుట్టు' రట్టు
- » 10 డిస్టిలరీల నుంచి 795 కోట్లు వసూలు
- » వాటి పేర్లు, ముడుపుల వివరాలు తెలిపిన ఈడీ
- » 441 కోట్ల ఆస్తుల జప్తు.. మనీలాండరింగ్ నిర్ధారణ
- » కుట్రలో విజయసాయి, రాజ్ కసిరెడ్డి భాగస్వాములు
- » మిగతా 'సొమ్ము'ను గుర్తించే దిశగా దర్యాప్తు

నవ్యాంధ్రలో జగన్ హయాంలో జరిగిన లిక్కర్ స్కాంలో సిట్ దర్యాప్తును లెక్కచేయని తాడేపల్లి బ్యాచ్.. ఇప్పుడు ఎన్‌ఫోర్స్‌మెంట్ డైరెక్టరేట్ (ఈడీ) రంగప్రవేశంతో వణికిపోతోంది. రూ.3,500 కోట్ల స్కాంలో ఈడీ ఇప్పటికే 1,048 కోట్ల లావాదేవీల గుట్టు విప్పడమే గాక.. కొందరు నిందితులకు చెందిన రూ.441 కోట్ల ఆస్తులు జప్తు చేసింది. మనీలాండరింగ్ కూడా జరిగినట్లు నిర్ధారించింది.ఈ యాంవత్ కుట్రలో విజయసాయిరెడ్డి, ప్రథమ నిందితుడు రాజ్ కసిరెడ్డి కీలక భాగస్వాములని తేల్చింది. మిగతా సొమ్ము ఏమైందో గుర్తించే దిశగా ఈడీ దర్యాప్తు ముమ్మరం చేసింది. లిక్కర్ స్కాంను దర్యాప్తు చేస్తున్న సిట్.. కోర్టులో దాఖలు చేసిన చార్జిషీట్లను పరిశీలించింది. మనీలాండరింగ్ జరిగినట్లు గుర్తించి పీఎంఎల్ఏ కింద ఈసీఐఆర్ నమోదు చేసి విచారణ చేపట్టింది. జగన్ హయాంలోని ముఖ్యులు, అధికారులు, లిక్కర్ వ్యాపారులు, ప్రైవేటు వ్యక్తులు కలిసి భారీ స్కాం చేసినట్లు తేల్చింది. మాజీ ఎంపీ విజయసాయిరెడ్డితో పాటు అప్పటి ముఖ్యమంత్రి జగన్ సలహాదారు రాజ్ కసిరెడ్డి ఈ కుట్రలో భాగస్వాములుగా పేర్కొంది. 2019 నవంబరులో ఆదాన్ డిస్టిలరీస్‌ను ప్రారంభించి అందులో డైరెక్టర్లుగా తమ మనుషులను నియమించారని వెల్లడించింది. 'పెట్టుబడి కింద రూ.62.25 కోట్లను విజయసాయిరెడ్డి తన అల్లుడు రోహిత్‌రెడ్డి, ఆయన సోదరుడు శరత్‌చంద్రారెడ్డి ద్వారా సమకూర్చి మద్యం వ్యాపారంలో లబ్ధిపొందారు. గత ప్రభుత్వంలో పలుకుబడి ఉండడంతో విశాఖ డిస్టిలరీస్, పీఎంకే డిస్టిలరీస్, ఎస్పీవై ఆగ్రోస్ డిస్టిలరీలను స్వాధీనం చేసుకుని భారీగా మద్యం ఆర్డర్లు తమ సొంత బ్రాండు(సుప్రీం బ్లెండ్ విస్కీ)కు పొందారు. మాన్యువల్ వ్యవస్థను దుర్వినియోగం చేసి కొన్ని స్థిరమైన పాపులర్ బ్రాండ్లను మార్కెట్ నుంచి తొలగించి.. ప్రత్యేక బ్రాండ్లకు అనుకూలంగా సప్లయ్ ఆర్డర్లు ఇచ్చారు. ముడుపులు పుచ్చుకున్నారు. ప్రముఖ బ్రాండ్లతో సమానంగా వినిపించే పేర్లతో కొత్త బ్రాండ్లు మార్కెట్‌లోకి తీసుకొచ్చి వాటి ధరలను కృత్రిమంగా పెంచారు. కొత్త బ్రాండ్లను అధిక ధరలతో విక్రయించడం వల్ల డిస్టలరీలు అధిక లాభాలు పొందాయి. దీంతో ప్రతి కేసుపై 15 నుంచి 20 శాతం వరకు కమీషన్ ఇవ్వాలని డిస్టిలరీలపై ఒత్తిడి తెచ్చారు. ముడుపులు చెల్లించని సంస్థలకు సప్లయ్ ఆర్డర్లు నిలిపేశారు. చెల్లింపులు ఆలస్యం చేశారు. ముడుపుల వ్యవహారంలో బూనేటి చాణక్య, ముప్పిడి అవినాశ్‌రెడ్డి, మహమ్మద్ సైఫ్ ముఖ్య పాత్ర పోషించారు' అని ఈడీ వెల్లడించింది.



### ప్రతి నెలా 100 కోట్ల అక్రమార్జన!!

లిక్కర్ స్కాంలో సుమారు రూ.3,500 కోట్ల ముడుపులు సేకరించినట్లు ఈడీ గుర్తించింది. కసిరెడ్డి రాజశేఖర్‌రెడ్డితో పాటు బూనేటి చాణక్య, ముప్పిడి అవినాశ్‌రెడ్డి, తూకేకుల ఈశ్వర్ కిరణ్‌కుమార్‌రెడ్డి, పైలా దిలీప్, సైఫ్‌లతో పాటు మరికొందరు ఇందులో భాగస్వాములైనట్లు పేర్కొంది. ప్రతి నెలా సుమారు రూ.100 కోట్లు అక్రమ ఆదాయం సంపాదించారని.. ఈ డబ్బును వివిధ ప్రదేశాల్లో నిల్వ చేసి తర్వాత సిండికేట్ సభ్యులకు పంపిణీ చేశారని తేల్చింది. తాజాగా నిందితులకు సంబంధించిన 50 ఆస్తులను పీఎంఎల్ఏ కింద ఈడీ అటాచ్ చేసింది. భూములు, స్థిరాస్తులతో పాటు బ్యాంకు బ్యాలెన్స్‌లు, డిపాజిట్లు కూడా ఉన్నాయి. ఈ ఆస్తులు ఏ-1 కసిరెడ్డి రాజశేఖర్‌రెడ్డి, అతని కుటుంబ సభ్యులు, బూనేటి చాణక్య, దొంతిరెడ్డి వాసుదేవరెడ్డి, ఇతరులకు సంబంధించినవిగా తెలిపింది. ఈ కేసులో ఈడీ ఇప్పటికే విజయసాయి రెడ్డి, వైసీపీ ఎంపీ మిథున్ రెడ్డితో పాటు రాజ్ కసిరెడ్డిని విచారించింది. తాజాగా ముప్పిడి అవినాశ్ రెడ్డిని ప్రశ్నించింది. ఇప్పటి వరకు రూ.1048.45 కోట్ల మనీ ట్రయల్ జరిగినట్లు తేల్చిన ఈడీ... ముడుపుల రూపంలో పది డిస్టిలరీల నుంచి లిక్కర్ గ్యాంగ్ రూ.794.77 కోట్లు వసూలు చేసినట్లు బహిర్గతం చేసింది. మరోవైపు నిందితులు సొంతంగా 4 మద్యం కంపెనీలు ఏర్పాటు చేసుకుని అధిక ధరలకు లిక్కర్ విక్రయించడం ద్వారా రూ.253.68 కోట్లు కొల్లగొట్టినట్లు ఆధారాలతో బయట పెట్టింది. రాజ్ కసిరెడ్డితో పాటు ఇతర నిందితులు కొనుగోలు చేసిన రూ.441 కోట్ల విలువైన ఆస్తులను ఈడీ జప్తు చేసింది. వీటిలో బ్యాంక్ బ్యాలెన్సులు, ఫిక్స్‌డ్ డిపాజిట్లు, భూములు, ఇతర స్థిరాస్తులున్నాయి. మిగతా సొమ్ము మనీ లాండరింగ్ జరిగినట్లు ఈడీ అధికారులు నిర్ధారణకు వచ్చారు. లిక్కర్ గ్యాంగ్‌కు భారీగా ముడుపులు చెల్లించిన మద్యం కంపెనీల వివరాలు బయట పెట్టారు. ముడుపులిచ్చిన కంపెనీలకు నిందితులు భారీగా ఆర్డర్లు ఇచ్చి నగదుతో పాటు బంగారం కాయిన్ల రూపంలోనూ తీసుకున్నారు. అత్యధికంగా తిలక్ నగర్ ఇండస్ట్రీస్ రూ.1472 కోట్లు, శర్వాణీ ఆల్కో రూ.881 కోట్లు, ఈగల్ డిస్టిలరీస్ రూ.822 కోట్లు విలువైన మద్యం ఆర్డర్లు పొంది అందుకు ప్రతిఫలంగా ముడుపులు చెల్లించాయి. తిలక్ నగర్ ఇండస్ట్రీస్ లిమిటెడ్ అత్యధికంగా 200 కోట్ల ముడుపులు ఇచ్చింది. మరోవైపు నిందితులు సొంత కంపెనీల ద్వారా అధిక ధరలకు మద్యం విక్రయించి వందల కోట్లు కొల్లగొట్టిన వైనాన్ని ఈడీ వివరించింది. షెల్ కంపెనీల ద్వారా జరిగిన నగదు మార్పిడిలో ఐదుగురు మధ్యవర్తుల పేర్లు వెల్లడించింది. వైసీపీ ప్రభుత్వంలో కీలకంగా వ్యవహరించిన విజయసాయిరెడ్డి ఆదాన్ డిస్టిలరీస్‌కు అప్పు ఇప్పించి లబ్ధి పొందినట్లు తేల్చింది. షెల్ కంపెనీల ద్వారా బోగస్ బిల్లులు, చెల్లింపుల ద్వారా నగదు మార్పిడి వ్యవస్థను మద్యం ముఠా నడిపించినట్లు తెలిపింది. ఇందులో దేశంలోని వివిధ ప్రాంతాలకు చెందిన ఐదుగురు ఏజెంట్లు.. పీయూష్ గగోడియా (18.29 కోట్లు), పౌరభ్ సురానా (12.69 కోట్లు), సయ్యద్ జిలానీ బాషా (30.28 కోట్లు), అప్పాజీ బెస్సేటి (రూ.13.99కోట్లు, ఆర్.వెంకిడుదురై (రూ.91.50 కోట్లు).. కీలక మధ్యవర్తులుగా వ్యవహరించి మొత్తం రూ.166.75 కోట్ల హవాలా సొమ్ము మార్పిడి చేశారని నిగ్గుతేల్చింది.




# లేస్తే మనిషి కాదు!

» కేసీఆర్‌పై ప్రత్యర్థుల చలోక్తులు
» స్థానిక ఎన్నికల్లో బీఆర్ఎస్ కుదేలు
» సీఎం రేవంత్‌ను ఎదుర్కోలేక గగ్గోలు
» కుమార్తె వేరుకుంపటితో బెంబేలు
» కొడుకును సీఎంను చేయలేనేమోనని దిగాలు
» వ్యూహచతురుడికి వ్యూహాలు కరువు

పాపం.. స్వయంప్రకటిత తెలంగాణ జాతిపిత కేసీఆర్‌కు ఎంత కష్టకాలమొచ్చింది? ఎర్రవల్లి ఫాంహౌస్ నుంచి బయటకు వచ్చి 'నేను లేస్తే మనిషిని కాదు' అని వార్నింగులు ఇస్తున్నారు. కుమారుడు కేటీఆర్‌ను సీఎం చేయడానికి కుమార్తెకు పొగపెట్టి పార్టీ నుంచి పంపేసిన ఆయన.. ఇప్పుడు ఉడుత ఊపులతో ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డిని బెదిరించాలని చూస్తున్నారు. చంద్రబాబును తెగ తిడితే తెలంగాణ జనం పొంగిపోయి మళ్లీ బీఆర్ఎస్‌కు అధికారం కట్టబెడతారని పగటి కలలు కంటున్నారు. రేవంత్‌రెడ్డి ప్రభుత్వానికి వ్యతిరేకంగా తాము ఏ కార్యక్రమం చేపట్టినా పెద్దగా సక్సెస్ కాకపోవడంతో కేసీఆర్‌కు ఏమీ తోచడం లేదు. రాజకీయ వ్యూహచతురుడిగా పేరొందిన ఆయన.. గత రెండున్నరేళ్లుగా ఏది తలపెట్టినా ఎదురుకొడుతోంది. సికింద్రాబాద్ కంటోన్మెంట్, జూబ్లీహిల్స్ స్థానాల్లో బీఆర్ఎస్ ఎమ్మెల్యేలు చనిపోవడంతో ఉప ఎన్నికలు జరిగాయి. రెండింటిలోనూ ఆ పార్టీ ఓడిపోయింది. కాంగ్రెస్ ఘనవిజయం సాధించింది. తర్వాత పంచాయతీ, మున్సిపల్ ఎన్నికల్లోనూ కాంగ్రెస్ హవాయే సాగింది. బీఆర్ఎస్ కాస్త పుంజుకోగలిగింది. ఈ మాత్రానికే మళ్లీ అధికారంలోకి వచ్చామన్నంతగా హడావుడి చేస్తున్నారు. జీవన్‌రెడ్డిలాంటి నేతలను కాంగ్రెస్‌లో నుంచి లాగేసి.. ఏదో సాధించేసినట్లుగా సంబరపడుతున్నారు. తనకు ఏ పదవీ ఇవ్వలేదని రేవంత్‌రెడ్డిపై ద్వేషం పెంచుకున్న జీవన్‌రెడ్డి.. తన రాజకీయ జీవితానికి తానే సమాధి తవ్వుకున్నారని ఆయన అనుచరులే వాపోతుండడం వేరే విషయం.

### అప్పుడూ ఇప్పుడూ ఫాంహౌస్ నుంచే..

అధికారంలో ఉన్న తొమ్మిదిన్నరేళ్లూ ఫాంహౌస్ నుంచే కేసీఆర్ పాలన సాగించారు. సచివాలయానికి రానేలేదు. ప్రతిపక్షాలను బకాసురుడిలా దిగమింగారు. 2014లో టీడీపీని.. 2019లో కాంగ్రెస్‌ను స్వాహాచేశారు. రాజకీయ ఎదుగుదలకు ఉప ఎన్నికలనే నమ్ముకున్న ఉద్యమ నేత.. ప్రతిపక్ష ఎమ్మెల్యేలను అడ్డగోలుగా కాంగ్రెస్‌లో చేర్చుకున్నారు. ప్రజాస్వామ్యాన్ని తుంగలో తొక్కారు. ఇప్పుడు తన పార్టీ నుంచి పది మంది ఫిరాయించేటప్పటికి నానా గగ్గోలు పెడుతున్నారు. వారు పార్టీ మారారనడానికి ఆధారాల్లేవని స్పీకర్ గడ్డం ప్రసాద్‌కుమార్ తీర్పు ఇవ్వడంతో హతాశులయ్యారు. తెలంగాణవాదాన్ని పక్కనపెట్టి.. తెలంగాణ రాష్ట్ర సమితి (టీఆర్ఎస్) పేరు తీసేసి భారత రాష్ట్ర సమితి (బీఆర్ఎస్) ని పెట్టుకున్న కేసీఆర్.. థర్డ్ ఫ్రంట్ ఏర్పాటుచేసి యునైటెడ్ ఫ్రంట్‌లో మాదిరిగా చంద్రబాబులా చక్రం తిప్పాలనుకున్నారు.. ప్రధానమంత్రి కూడా అయిపోదామనుకున్నారు. దేశ సమస్యలన్నిటినీ చిటికెలో తీర్చేస్తానన్నారు. 2023 అసెంబ్లీ ఎన్నికల్లో వరుసగా మూడోసారి గెలిచి



హ్యాట్రిక్ సృష్టించి.. జాతీయ రాజకీయాల్లో తన ప్రాధాన్యం చాటాలనుకున్నారు. కానీ తానొకటి తలిస్తే.. తెలంగాణ ప్రజలు వేరొకటి తలిచారు. తొమ్మిదిన్నరేళ్లలో ఆయన కుటుంబ పాలనను ప్రత్యక్షంగా చూశాక.. మబ్బులు విడిపోయాయి. రేవంత్‌రెడ్డి రూపంలో వారికి ప్రత్యామ్నాయం కనిపించింది. అందుకే తెలంగాణ రాష్ట్రాన్ని ఇచ్చిన కాంగ్రెస్‌ను గెలిపించారు. ఎన్నికల ఫలితాలు వచ్చాక కేసీఆర్ ఎర్రవల్లి ఫాంహౌస్ నుంచి బయటకు వచ్చింది లేదు. సీఎంగా ఉన్నప్పుడు కూడా రాలేదనుకోండి. మొత్తం పాలనంతా అక్కడి నుంచే సాగించారు. వాస్తు దోషం ఉందని సచివాలయం ముఖమే చూడలేదు. పాత సెక్రటేరియట్‌ను కూల్చి కొత్తది కట్టుకున్న తర్వాత కూడా వాస్తు భయంతో అడుగుపెట్టలేదు. రేవంత్ సీఎం అయిన తర్వాత కాళేశ్వరం ప్రాజెక్టు కూలిపోవడంపై విచారణ జరిపించారు. రీడిజైనింగ్ పేరిట రూ.లక్షా పది వేల కోట్లకుపైగా ప్రజాధనాన్ని కేసీఆర్ ఖర్చుచేసిన వైనాన్ని వెలుగులోకి తెచ్చారు. కాళేశ్వరం పనిచేయకపోయినా.. ప్రజలకు తాగు, సాగునీటికి ఇబ్బంది లేకపోవడం గమనార్హం. విచారణకు సహకరిస్తామన్న కేసీఆర్, ఆయన మేనల్లుడు, నీటిపారుదల శాఖ మాజీ మంత్రి హరీశ్‌రావు.. జస్టిస్ పీసీ ఘోష్ కమిషన్ విచారణకు ఏ మాత్రం సహకరించలేదు. నివేదిక వచ్చాక.. దాని ఆధారంగా చర్యలు తీసుకోవద్దని హైకోర్టుకెళ్లారు. వారిపై చర్యలను తాత్కాలికంగా కోర్టు అడ్డుకుంటే.. తమకు క్లీన్‌చిట్ వచ్చినట్లుగా రాష్ట్రవ్యాప్తంగా బీఆర్ఎస్ నేతలు సంబురాలు చేసుకోవడం చూసి జనం ముక్కున వేలేసుకుంటున్నారు.

### కుమార్తె కొత్త పార్టీ..

బీఆర్ఎస్ కుటుంబ పార్టీ అని అందరికీ తెలుసు. కుమారుడు కేటీఆర్, కుమార్తె కవితకు పొసగకపోతున్నా.. అధికారంలో ఉన్నన్నాళ్లూ కేసీఆర్ ఎలాగోలా ఇద్దరినీ సమాధానపరుస్తూ వచ్చారు. ఢిల్లీ మద్యం పాలసీ స్కాంలో ఇరుక్కున్న కవితను సీబీఐ అరెస్టు చేయడంతో.. ఒకానొక దశలో ఆమెకు బెయిల్ కోసం బీజేపీతో రాజీపడడానికి కూడా ఆయన వెనుకాడలేదన్న విమర్శలున్నాయి. తర్వాత ఆమె బెయిల్‌పై బయటకు వచ్చారు. అయితే 2023లో ఓటమి అనంతరం అన్నాచెల్లెళ్ల మధ్య విభేదాలు తీవ్రమయ్యాయి. తనపై అవినీతి ముద్ర వేసి పార్టీలో తనను పక్కనపెట్టేశారన్న భావన కవితలో బాగా నాటుకుపోయింది. కేసీఆర్ కూడా ఏమీ చేయలేని పరిస్థితికి వెళ్లడంతో ఆమె మొదట హరీశ్‌రావును, తర్వాత అన్నను టార్గెట్ చేశారు. దీంతో పార్టీ నుంచి ఆమెను సస్పెండ్ చేశారు. ఇక లాభం లేదనుకుని ఆమె తెలంగాణ రక్షణ సేన (టీఆర్ఎస్) పేరుతో కొత్త పార్టీ పెట్టుకున్నారు. అసలైన టీఆర్ఎస్ తనదేనని ప్రకటించుకున్నారు. తెలంగాణ రాష్ట్ర సమితిని భారత రాష్ట్ర సమితిగా మార్చుకోవడం వల్లే తెలంగాణ ప్రజలు తనను ఓడించారని.. తిరిగి తెలంగాణ రాష్ట్ర సమితిగా మారాలని కేసీఆర్ తన సన్నిహితులతో కసరత్తు చేస్తున్నారు. ఈ దశలో కుమార్తె టీఆర్ఎస్ పేరిట పార్టీ పెట్టుకోవడంతో కేసీఆర్ బిత్తరపోయారు. పైగా ఆమె నేరుగా తననే టార్గెట్ చేయడంతో విస్తుపోయారు. తెలంగాణకు అండగా ఉన్న కేసీఆర్ ఇప్పుడు మారిపోయారంటూ ఆమె దాడి ప్రారంభించారు. బీఆర్ఎస్ ఓట్లను ఆమె చీల్చుతుందేమోనన్న ఆందోళన ఆయనలో అప్పుడే పెరిగిపోవడం విశేషం.

### ఉరుము ఉరిమి..

ఉరుము ఉరిమి మంగళంమీద పడినట్లుగా.. కుమార్తెను కంట్రోల్ చేయడంలో విఫలమైన కేసీఆర్.. కొందరు పార్టీ నేతలను టార్గెట్ చేశారు. 'పార్టీలో ఉండదలుచుకుంటే ఉండండి.. లేదంటే మీకు నచ్చిన పార్టీలోకి వెళ్లండి. అంతేకానీ, ఆటో కాలు ఇటో కాలు వేస్తామంటే కుదరదు. సోషల్ మీడియాలో మీరు వేసే డ్రామాలు ఇక్కడ పని చేయవు. పార్టీ కోసం, ప్రజల కోసం పని చేయండి. ఇష్టం వచ్చినట్లు చేస్తామంటే ఇకపై మీ ఆటలు సాగవు' అని హెచ్చరించారు. బీఆర్ఎస్ ఆవిర్భావ దినోత్సవ సభలో ఆయనీ వ్యాఖ్యలు చేశారు. ఇందుకోసం ఫాంహౌస్ నుంచి తెలంగాణ భవన్‌కు ఆయన తరలివచ్చారు. పార్టీ లైన్‌లో పని చేయకపోతే సిట్టింగ్‌లకు కూడా సీట్లు ఇచ్చేది లేదన్నారు. కొందరు బీఆర్ఎస్ నేతలు.. ఇతర పార్టీల అధినేతలతో సమావేశమై.. వారు తమను ఆహ్వానిస్తున్నారంటూ సోషల్ మీడియాలో హల్‌చల్ చేస్తున్నారు. అది చూసి మరికొందరు పక్కచూపులు చూస్తున్నారు. రేవంతే వారిని తనపైకి ఎగదోస్తున్నారని కేసీఆర్ గుర్రుగా ఉన్నారు. పార్టీ నేతలతో ఆయన్ను తెగ తిట్టిస్తున్నారు.

### రేవంత్ ఎదురుదాడి..

రాజకీయ విమర్శలు శ్రుతి మించితే రాజకీయ వాతావరణం కలుషితమవుతుంది. కేసీఆర్, కేటీఆర్, హరీశ్‌రావు చేస్తున్న విమర్శలను సీఎం రేవంత్‌రెడ్డి అదే స్థాయిలో తిప్పికొడుతున్నారు. 'పడనోళ్లు, నచ్చనోళ్లు కడుపు నొప్పితో ఎద్దేవా మాటలు మాట్లాడుతున్నారు. మీరు ఏడ్చుకుంటూనే ఉండండి.. నేను చేసుకుంటూనే పోతానే ఉంటా. అధికారం పోయిందని కేసీఆర్ కుటుంబం పెట్టే పెడబొబ్బలు నా చెవులో సంగీతం వినిపించినట్లు ఉంటుంది. ఇంకో 10, 20 ఏళ్లు రాష్ట్రాన్ని దోచుకుందామని కలలు కన్నారు. అర్థాంతరంగా ఓ రైతు బిడ్డ వచ్చి గుంజుకుపోయాడనే బాధ కేసీఆర్ కుటుంబంలో ఎక్కువైంది. లోక కల్యాణం కోసం ఎవరైనా యాగాలు చేస్తుంటే శుక్రాచార్యుడు మారీచుడు, సుబాహుడనే రాక్షసులను ఊరి మీదకు వదిలి యాగాల్లో రక్తం, మాంసాలు వేయించి అడ్డుకునే వాడు. ఫాంహౌస్‌లో ఉన్న శుక్రాచార్యుడు ఇద్దరిని (కేటీఆర్, హరీశ్‌లను) జనంలోకి వదిలాడు' అని మండిపడ్డారు.

### జగన్‌కు మళ్లీ కేసీఆర్ గాలం

జగన్‌కు రాజకీయ గురువుగా ఉన్న కేసీఆర్‌కు ఇప్పుడు ఇతర పార్టీల వారెవరూ తోడు లేరు. 2019–24 మధ్య జగన్ ఆయన మాటను తు.చ. తప్పకుండా పాటించేవారు. ఆయన సలహాతోనే అమరావతిని బొందపెట్టారు. విశాఖలో, ఇతర ప్రాంతాల్లో కబ్జాలకు తెరలేపారు. ముందు గురువు.. తర్వాత శిష్యుడు వరుసగా ఓడిపోయినా.. పరస్పర సహకారంలో మాత్రం ముందున్నారు. పరాజయం తర్వాత జగన్ హైదరాబాద్ రాకుండా తాడేపల్లి, బెంగళూరు ప్యాలెస్‌ల మధ్య చక్కర్లు కొడుతున్నారు. ఆయన మళ్లీ హైదరాబాద్‌కు వస్తే.. ఉమ్మడి శత్రువులైన రేవంత్‌రెడ్డి, చంద్రబాబులను దెబ్బతీయొచ్చని కేసీఆర్ భావిస్తున్నారు. జగన్‌కు వర్తమానం పంపారని.. దీంతో ప్రతి వారాంతంలో (శని, ఆదివారాల్లో) హైదరాబాద్ లోటస్‌పాండ్‌లో బసచేయాలని జగన్ నిర్ణయించుకున్నారని తెలుస్తోంది.



# పూరి సినిమా ఎక్కడ?

టాలీవుడ్లో చాలామంది హీరోల కెరీర్లను మలుపు తిప్పిన దర్శకుడు పూరి జగన్నాథ్. మహేష్ బాబుకు ఒక 'పోకిరి', పవన్ కళ్యాణ్‌కు ఒక 'బద్రి', అల్లు అర్జున్‌కు ఒక 'దేశముదురు'.. రవితేజకు ఇట్లు శ్రావణి సుబ్రహ్మణ్యం, ఇడియట్, అమ్మ నాన్న ఓ తమిళ అమ్మాయి లాంటి మరపురాని సినిమాలు అందించాడు పూరి. బుజ్జిగాడు, ఏక్ నిరంజన్ సినిమాలు సరిగా ఆడకపోయినా ప్రభాస్ కెరీర్లో అవి చాలా స్పెషల్. రామ్‌కు 'ఇస్మార్ట్ శంకర్' కూడా ప్రత్యేకమైన సినిమానే. ఐతే ఒకప్పుడు వైభవం చూసిన ఈ స్టార్ డైరెక్టర్.. కొన్నేళ్లుగా గడ్డు పరిస్థితులు ఎదుర్కొంటున్నాడు. లైగర్, డబుల్ ఇస్మార్ట్ చిత్రాలు భారీ నష్టాలను మిగల్చడంతో డిస్ట్రిబ్యూటర్లు ఆయనతో గొడవ పడి సెటిల్మెంట్ కోరుతున్నారు. 'లైగర్' నష్టాలను 'డబుల్ ఇస్మార్ట్'తో పూడుద్దామని అనుకుంటే.. ఆ సినిమా కొత్తగా లాస్ తెచ్చి పెట్టి పూరిని తీవ్ర ఇబ్బందికర పరిస్థితుల్లోకి నెట్టింది.




దీంతో కొంచెం గ్యాప్ తీసుకున్న పూరి.. ఆపై జాగ్రత్తగా ఒక కథ రెడీ చేసుకుని పట్టాలెక్కించాడు. అదే.. స్లమ్ డాగ్. తమిళ సీనియర్ నటుడు విజయ్ సేతుపతి ఇందులో హీరోగా నటించాడు. సంయుక్త, టబు, దునియా విజయ్ ముఖ్య పాత్రలు పోషించారు. ఐతే ఈ సినిమా పూర్తయి నెలలు కావస్తున్నా.. విడుదలకు నోచుకోవడం లేదు. అసలు ఈ మూవీ గురించి ఏ అప్‌డేట్ లేదు. కనీసం టీజర్ కూడా లాంచ్ చేయలేదు. రిలీజ్ డేట్ చెప్పట్లేదు. గత సినిమాల తాలూకు సెటిల్మెంట్లు పూర్తయితే తప్ప ఈ చిత్రాన్ని విడుదల కానివ్వబోమని డిస్ట్రిబ్యూటర్లు, ఎగ్జిబిటర్లు పంతం పట్టి కూర్చున్నారని.. దీంతో పూరి ఏమీ చేయలేకపోతున్నారని తెలుస్తోంది. ఇంతకుముందు తీసిన సినిమాల్లా ఇది పూరి సొంత చిత్రం కాదు. దీంతో వేరే నిర్మాతను పెట్టి సినిమా చేశారు. ఇది పూరి నిర్మాణంలో తెరకెక్కిన సినిమా కాకపోయినా.. డిస్ట్రిబ్యూటర్లు ఆయన్ని వదలట్లేదు. అందుకే దీనికి బిజినెస్ కూడా జరగక రిలీజ్ ఆగినట్లు తెలుస్తోంది. ఇంతకుముందు పూరి నుంచి సాయం పొందిన వాళ్లు, ఆయన వల్ల కెరీర్లను చక్కదిద్దుకున్న వాళ్లు కాస్త సాయం పడితే తప్ప ఈ చిత్రం బయట పడేలా కనిపించడం లేదు. మరి ఆయన్ని ఆదుకునేదెవరో?

# దృశ్యం-3కి ఇరాన్ యుద్ధం దెబ్బ

ఈ ఏడాది పాన్ ఇండియా స్థాయిలో మోస్ట్ అవైటెడ్ చిత్రాల్లో 'దృశ్యం-3' ఒకటి. సౌత్ ప్రేక్షకులందరూ మలయాళ వెర్షన్ కోసం ఎదురు చూస్తుండగా.. నార్త్ ఆడియన్స్ హిందీ వెర్షన్ కోసం వెయిట్ చేస్తున్నారు. ముందుగా మలయాళ వెర్షన్ ఏప్రిల్ 2న విడుదల కావాల్సింది. గత ఏడాదే ఈ సినిమా చిత్రీకరణ పూర్తి చేసిన చిత్ర బృందం.. విడుదలకు అన్ని ఏర్పాట్లూ చేసింది. కానీ ఇప్పుడు పరిస్థితులు విడుదలకు అనుకూలంగా లేకపోవడంతో సినిమాను వాయిదా వేస్తున్నట్లు సమాచారం. ఏప్రిల్ 2న ఈ చిత్రం విడుదల కావట్లేదట. దీనిపై ఒకట్రెండు రోజుల్లో అధికారిక ప్రకటన కూడా రానున్నట్లు తెలుస్తోంది.

'దృశ్యం-3' వాయిదాకు కారణం.. గల్ఫ్ దేశాల్లో పరిస్థితులు బాగా లేకపోవడమే. అమెరికా, ఇజ్రాయెల్‌లతో ఇరాన్ యుద్ధం కారణంగా గల్ఫ్ దేశాల్లో అనిశ్చితి










నెలకొంది. అక్కడ కొన్ని వారాలుగా అక్కడ గగన తలాన్ని మూసేశారు. దైనందిన కార్యక్రమాలు స్తంభించిపోయాయి. ఆ దేశాల్లో కొత్త సినిమాలు రిలీజ్ కావట్లేదు. మలయాళ చిత్రాలకు గల్ఫ్ దేశాల్లో మంచి మార్కెట్ ఉంది. ముఖ్యంగా మోహన్ లాల్ సినిమాలకు ఆ దేశాల్లో భారీ వసూళ్లు వస్తుంటాయి. అక్కడ ఆయన సినిమా రిలీజ్ కాకపోతే చాలా ఆదాయం కోల్పోవాల్సి ఉంటుంది. అందుకే 'దృశ్యం-3'ని వాయిదా వేయాలని టీం నిర్ణయించుకున్నట్లు తెలుస్తోంది.

'దృశ్యం-3'కి ఉన్న హైప్ దృష్ట్యా ఈపాటికే ఆ సినిమా ప్రమోషన్లు గట్టిగా చేస్తుండాలి. కానీ టీం సైలెంట్‌గా ఉంది. పరిస్థితులు మెరుగుపడతాయేమో, థియేటర్లు తెరుచుకుంటాయేమో అని చూశారు కానీ.. అలాంటి సంకేతాలేమీ కనిపించడం లేదు. సాధారణ పరిస్థితులు రావడానికి ఇంకా టైం పట్టేలా ఉంది. కాబట్టి మళ్లీ థియేటర్లు తెరుచుకున్న దాన్ని బట్టి ఈ సినిమాకు రిలీజ్ డేట్ ఖరారు చేస్తారు. వచ్చే నెలలోనే రావల్సిన మోహన్ లాల్, మమ్ముట్టిల మల్టీస్టారర్ 'పేట్రియాట్'ను కూడా వాయిదా వేయడం లాంఛనంగానే కనిపిస్తోంది.

# వ్రతం ఫలించింది.. ఫలితం రాలేదు




ఒకప్పుడు తెలుగులో అగ్ర కథానాయకుల్లో ఒకడిగా ఉండేవాడు రాజశేఖర్. అంకుశం, మగాడు, అల్లరి ప్రియుడు లాంటి చిత్రాలతో ఒక దశలో టాప్-4 హీరోలకు గట్టి పోటీ ఇచ్చే స్థితిలో ఉన్నాడాయన. కానీ తర్వాత సరైన సినిమాలు చేయకపోవడం, రీమేక్‌ల ట్రెండ్ ముగిశాక కూడా వాటినే పట్టుకుని వేలాడడంతో ఈ సీనియర్ హీరో ఫ్యాన్ ఫాలోయింగ్, మార్కెట్ బాగా దెబ్బ తినేశాయి. 'గడ్డం గ్యాంగ్' సినిమా టైంకి ఆయన మార్కెట్ జీరో అయిపోయింది. ఆ తర్వాత 'గరుడవేగ'తో హిట్టు కొట్టినా.. ఆ విజయాన్ని తర్వాత నిలబెట్టుకోలేకపోయాడు రాజశేఖర్. దీంతో ఆయన హీరో వేషాలను పక్కన పెట్టక తప్పలేదు. చాలామంది సీనియర్ హీరోల్లాగే చివరికి రాజశేఖర్ క్యారెక్టర్ రోల్స్ చేయడానికి రెడీ అయ్యాడు. కొన్నేళ్ల ముందు 'ఎక్స్‌ట్రార్డినరీ మ్యాన్' సినిమాలో స్పెషల్ రోల్ చేయగా.. ఆ మూవీ డిజాస్టర్ కావడంతో ఆ పాత్ర జనం దృష్టిలో పడలేదు. దీంతో మళ్లీ కెరీర్లో గ్యాప్ తప్పలేదు.

ఈ విరామం తర్వాత ఇటీవల బైకర్ సినిమాతో ప్రేక్షకుల ముందుకు వచ్చారు రాజశేఖర్. ఈ సినిమకు పాజిటివ్ టాక్, రివ్యూలు వచ్చాయి. రాజశేఖర్ చేసిన సునీల్ నారాయణ్ పాత్ర గురించి, అందులో ఆయన పెర్ఫామెన్స్ గురించి అందరూ పాజిటివ్‌గా మాట్లాడారు. సటిల్ పెర్ఫామెన్స్‌తో ఆ పాత్రను పండించారు రాజశేఖర్. కాకపోతే సినిమా అనుకున్నంతగా ఆడలేదు. వీకెండ్ వరకు సందడి చేసి తర్వాత చల్లబడిపోయింది. మంచి సినిమా అని పేరొచ్చిందే తప్ప కమర్షియల్ సక్సెస్ కాలేదు బైకర్. వ్రతం చెడ్డా ఫలితం దక్కిందని అంటుంటారు. కానీ ఇక్కడ మాత్రం వ్రతం విజయవంతం అయినా ఫలితం దక్కనట్లు అయింది పరిస్థితి. సినిమా హిట్ కానపుడు ఎవరెంత కష్టపడినా పెద్దగా ప్రయోజనం ఉండదు. రాజశేఖర్ స్పెషల్ రోల్స్ చేసిన రెండు సినిమాలూ నిరాశకు గురి చేసిన నేపథ్యంలో మున్ముందు ఆయన కెరీర్ ఎలా ఉంటుందన్నది ఆసక్తికరం. సినిమా ఫలితాన్ని పట్టించుకోకుండా ఆయన పెర్ఫామెన్స్‌కు వచ్చిన పేరును మాత్రమే గుర్తించి టాలీవుడ్ ఫిలిం మేకర్స్ అవకాశాలిస్తారేమో చూడాలి.


ఏడడుగుల బంధంతో ఏకమైన
మీ ఇద్దరూ జన్మజన్మలకూ ఇలాగే
ఆనందంగా కలిసుండాలని కోరుకుంటూ...
కిరణ్ & పుష్పలకు
వివాహ శుభాకాంక్షలు.
బుచ్చి రాంప్రసాద్,
రజని
ఏపీ బ్రాహ్మణ కార్పోరేషన్ చైర్మన్,
వైస్ ప్రెసిడెంట్, టీడీపీ స్టేట్ కమిటి



ఈ అందమైన కలయిక మీ ఇద్దరి జీవితాల్లో
సరికొత్త వెలుగులు నింపాలని కోరుకుంటూ...

**కిరణ్ & పుష్పలకు**

వివాహ మహోత్సవ శుభాకాంక్షలు.

**శ్రీకాంత్ మేక**

Pioneer TEK Services | Tektra IT Services



మీ వైవాహిక జీవితం ఎప్పటికీ
ప్రేమ, ఆప్యాయతలతో వర్ధిల్లాలని ఆశిస్తూ...

**కిరణ్ & పుష్ప లకు**

వివాహ శుభాకాంక్షలు.



**శ్రీధర్ గొట్టిపాటి**

ఛైర్మన్
ఎన్టీఆర్ ఫౌండేషన్
యూఎస్ఏ




Printed & Published by Sagar Doddapaneni on Behalf of Sampark Media, USA
For Advts Send an Email to: ads@namasteandhra.com, # 510-409-1309, Read E-Paper @www.namasteandhra.com